**ప్రజలకు / పాఠకులకు ముఖ్య విజ్ఞప్తి**

"ప్రజాప్రశ్న" దినపత్రిక పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు, విరాళాలు, ప్రకటనల పేరుతో నగదు లేదా ఇతర రూపంలో డిమాండ్ చేస్తే దయచేసి నమ్మవద్దు.

అలాంటి వ్యక్తుల వివరాలను వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రజాప్రశ్న యాజమాన్యం



PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 6 సంచిక: 49, పేజీలు - 08

శుక్రవారం, ఆగస్టు 14, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







# దాడి చేసింది ఎవరు..

# కేసులు పెట్టింది ఎవరిపై..?

- కల్తీ ఆహారంపై సమాచారం ఇవ్వడమే నేరమా.?- జర్నలిస్టులపై కేసుల వెనుక ఎవరి హస్తం.?
- మాఫియా దాడులు, మహిళా జర్నలిస్టుపై దురుసు ప్రవర్తన..
- అయిన కేసులు మాత్రం రిపోర్టర్లపైనేనా.?



మహిళ జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం



ఆటోలో పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్న దృశ్యం



జర్నలిస్టుపై దాడి చేస్తున్న దృశ్యం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కల్తీ ఆహార పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తుంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆటో ట్రాలీ లో పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారాన్ని అధికారులకు చేరవేసిన జర్నలిస్టులే చివరకు కేసుల పాలవడం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది.

### దాడి చేసింది ఎవరు.? భయభ్రాంతులకు గురిచేసింది ఎవరు.?

హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లోని బృందావన్ కాలనీ రోడ్ నెం.2లో పన్నీర్ వ్యవహారంలో ఎవరు ఎవరిని దూషించారు, ఎవరిపై దాడి చేశారు. అసభ్య పదజాలంతో దూషించింది ఎవరు.? చివరకు కేసులు ఎదుర్కొంటున్నది ఎవరు.? అన్న ప్రశ్నలు ప్రజలలో వినిపిస్తున్నాయి. హబ్సిగూడ స్ట్రీట్ నంబర్--8, బృందావన్ కాలనీ రోడ్ నెం.2లో రోడ్డుపై పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారం జర్నలిస్టులకు అందడంతో వారు అక్కడికి వెళ్లి ఫొటోలు, వీడియోలు తీసినట్లు తెలుస్తోంది. అనంతరం పోలీసు అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు సమాచారం అందించారు. సంబంధిత అధికారులు వచ్చే వరకు కొంత దూరంలో వేచి ఉన్నారని సోషల్ మీడియాలో తిరుగుతున్న వీడియో చూస్తే అర్థమవుతోంది. కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడకుండా చూడాలన్న సామాజిక బాధ్యతతోనే అధికారులకు సమాచారం అందించామని జర్నలిస్టులు తెలిపారు. అయితే అధికారులు వచ్చే వరకు అక్కడ వేచి ఉన్న జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో ఇప్పుడు సంచలనంగా మారాయి. జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, వారిపై చేయి చేసుకోవడం, తోసి వేయడం, మహిళా జర్నలిస్టుపై కూడా దాడి చేసి, ఆమె ఫోన్ లాక్కొని పలు రకాల ఇబ్బందులకు గురిచేయడం వీడియోలలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది.



మహిళా జర్నలిస్టుపై దాడికి తెగపడ్డ దృశ్యం

### వీడియోలో కనిపించలేదా.? దాడి ఎవరు చేశారో తెలియదా.?

జర్నలిస్టుల ఆరోపణల ప్రకారం దాడి, అసభ్య పదజాలలతో దుర్భాషలు, బెదిరింపులకు సంబంధించిన వీడియోలు ఉన్నప్పటికీ వాటిని పరిశీలించకుండానే, ప్రాథమిక విచారణ పూర్తికాకుండానే జర్నలిస్టులపై ఆగమేఘాల మీద కేసులు నమోదు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కల్తీ వ్యవహారాలను అడ్డుకోవాలని అధికారులకు సమాచారం ఇచ్చినందుకు కేసుల బహుమతా.? అంటూ జర్నలిస్టు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

కల్తీ పన్నీర్ దందాను కట్టడి చేయాల్సిన బాధ్యత ఫుడ్ సేఫ్టీ అధికారులది కాదా.? పోలీసు శాఖకు సమాచారం అందితే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులది కాదా.? మరి అధికారులు తమ పని చేయకుంటే, జర్నలిస్టులుగా సమాచారం అందించకపోతే కల్తీ ఆహార దందాలు వెలుగులోకి వచ్చేది ఎలా.? ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యవహారాలను బయటకు తీసుకురావడం కూడా పోలీసు అధికారులు నేరంగా పరిగణిస్తే, భవిష్యత్తులో అవినీతి అక్రమాలపై ప్రశ్నించడానికి జర్నలిస్టులు ముందుకు వస్తారా.?

### 'మాకెందుకులే' అనుకుంటే జర్నలిజానికి అర్థమేంటి.?

ఇలాంటి ఘటనలు జర్నలిస్టుల్లో భయాన్ని పెంచే ప్రమాదం ఉంది. అవినీతి, అక్రమాలు బయటపెడితే కేసులు.. ప్రశ్నిస్తే బెదిరింపులు.. వాస్తవాలు రాస్తే దాడులు అనే పరిస్థితి ఏర్పడితే జర్నలిస్టులు ఇకపై కేవలం ప్రెస్‌నోట్లు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల వార్తలకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత అధికారులు గుర్తించాలి. సమాజంలో జరుగుతున్న తప్పులను, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే జర్నలిజం ప్రధాన బాధ్యత. అందుకే ఈ వ్యవహారంలో దాడి చేసింది ఎవరు.? జర్నలిస్టులను ఎవరు బెదిరించారు.? మహిళా జర్నలిస్టుపై దురుసుగా ప్రవర్తించింది ఎవరు.? అనే అంశాలపై రాష్ట్ర డిజిపి, హైదరాబాద్ నగర సీపీ పూర్తిస్థాయి విచారణ చేయించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో జర్నలిస్టులపై నమోదైన కేసుల విషయంలోనూ వీడియో ఆధారాలు, ప్రత్యక్ష సాక్ష్యాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

### డీజీపీ, సీపీ స్పందించాలి

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్నలిస్టులపై జరిగిన ఘటనపై తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీ ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయి నిష్పక్షపాత విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కల్తీ ఆహారాన్ని అరికట్టేందుకు సమాచారం అందించే వారిని రక్షించాల్సింది పోయి, వారినే నిందితులుగా నిలబెట్టే పరిస్థితి ఏర్పడితే అది ప్రజల్లో తప్పుడు సంకేతాలను పంపే ప్రమాదం ఉంది.

**కల్తీపై పోరాటం చేసేవారికి రక్షణ కావాలి.. అక్రమాలను బయటపెట్టేవారికి కేసుల భయం కాదు. దాడి చేసిన వారిపై చర్యలు ఎప్పుడు.? జర్నలిస్టులపై కేసులు ఎందుకు.? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంది.**

# హిందూ - ముస్లింలు ఇద్దరూ

# నాకు రెండు కళ్లలాంటి వారు

## మైనారిటీల ప్రతిభా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 'హిందూ ముస్లింల మధ్య నాకు వ్యత్యాసం లేదు. హిందూ – ముస్లింలు ఇద్దరూ నాకు రెండు కళ్లలాంటి వారు'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన అభ్యర్థులు తెలంగాణ రైజింగ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మైనారిటీల ప్రతిభా సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రూప్ 1, 2, 3, 4 తదితర కేటగిరీల్లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎంపికైన, అలాగే నీట్, ఐఐటీ, ఎన్ఐటీ లాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 782 మంది మైనారిటీ అభ్యర్థులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

### నైపుణ్యం ఉంటే భవిష్యత్తు మారుతుంది

ప్రజాప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. 'చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది.

2లో..

# ఏకంగా 5 కీలక బిల్లులు బంద్!

## - ప్రతిపక్షాల వ్యూహాత్మక దెబ్బ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గురువారం ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు భారత రాజకీయంలో ఒక కొత్త చర్చకు తెరలేపాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైన సమయానికి, బెంగాల్ ఎన్నికల ఫలితాలు , వివిధ పార్టీల ఎంపీల చేరికతో అధికార ఎన్డీఏ కూటమి పూర్తి ఆధిక్యంలో కనిపించింది. ప్రతిపక్షాలు తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం సభలో సులభంగానే తన అజెండాను నెరవేర్చుకుంటుందని విశ్లేషకులు భావించారు. కానీ, సభ ముగిసే సమయానికి సీన్ పూర్తిగా తిరగబడింది. విద్యార్థుల ఉద్యమం ఇచ్చిన మైలేజీని వ్యూహాత్మకంగా వాడుకున్న విపక్షాలు, పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని గట్టి డిఫెన్స్‌లో పడేశాయి. ఈ సమావేశాల్లో మోదీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుకు తెచ్చిన అనేక బిల్లులు ప్రతిపక్షాల ఆందోళనల హోరులో

2లో..

## మహిళలకు ఫ్రీగా ఆటోమేటిక్ కుట్టుమిషన్లు

### - ఒక్కోటి రూ.12 వేలు, ఈనెల 15 నుంచి దరఖాస్తులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని బీసీ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక శుభవార్త అందించింది. మహిళలు ఇంటి నుంచే ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఉచిత ఆటోమేటిక్ కుట్టుమిషన్లను అందించేందుకు ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది.

2లో..

## బీఆర్ఎస్ కట్టిన ఇండ్ల కంటే

# మూడింతల ఇళ్లు నిర్మిస్తాం

### - జరకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనన్న మంత్రి పొంగులేటి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడు శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం సాయంత్రం కూకట్పల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఆనాటి ప్రభుత్వం కమిషన్లు రావన్న కారణంగా పేదలకు ఇళ్ళు కట్టలేదని, కమిషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. దీనికి భిన్నంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఎకరా 200 కోట్ల రూపాయల వరకు ఉన్నప్పటికీ

2లో..

# గ్రాఫిక్స్ అన్న వాళ్లే తలదించుకునేలా అమరావతి

## - సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభోత్సవంలో చంద్రబాబు

- ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు. గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు,

2లో..

# ఏకంగా 5 కీలక బిల్లులు బంద్!

కొట్టుకుపోయాయి. దేశ రాజకీయ చిత్రాన్ని మార్చే నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' (వీబీఎస్ఏ) బిల్లు, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టిట్యూట్ బిల్లు, అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధుల తొలగింపు బిల్లులు ఆమోదం పొందలేకపోయాయి. ముఖ్యంగా డెలిమిటేషన్ విషయంలో డీఎంకే మద్దతు కూడగట్టాలని కేంద్రం భావించినప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వంలో విపక్షాలు అమలు చేసిన పక్కా వ్యూహంతో ప్రాంతీయ పార్టీలేవీ ఎన్డీఏ వైపు మొగ్గు చూపలేకపోయాయి. ఫలితంగా లోక్‌సభ పర్ఫామెన్స్ కేవలం 19 శాతానికి, రాజ్యసభ 39 శాతానికి పడిపోయింది.

### 'చలో సంసద్' సెగ.. విద్యార్థుల పోరుతో దిగొచ్చిన సర్కార్!

దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' పిలుపు ఈ సమావేశాలకు ప్రధాన మలుపుగా మారింది. నిరసన తెలుపుతున్న అహింసయుత విద్యార్థులపై పోలీసులు పెల్లెట్ తుపాకులు వాడారనే ఆరోపణలను ప్రతిపక్షాలు అస్త్రంగా మలచుకున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధితులైన విద్యార్థులను కలవడం, ప్రధాని నివాసం వద్ద అనూహ్య ధర్నాకు దిగడం వంటి చర్యలతో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. ఈ నిరసనల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందంటే, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

### అమిత్ షాకు సవాల్.. ఆగిపోయిన టీ పార్టీ సంప్రదాయం!

విద్యార్థులపై పోలీసుల ప్రవర్తనపై హోంమంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. గత బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలపై విరుచుకుపడిన అమిత్ షా, ఈ సమావేశాల్లో మాత్రం విపక్షాల నిరసనల నడుమ చివరి రోజు మాత్రమే లోక్‌సభలో స్వల్ప సమయం కనిపించడం గమనార్హం. సభ ముగింపు సందర్భంగా స్పీకర్ ఇచ్చే సాంప్రదాయ తేనీటి విందుకు కూడా "హోంమంత్రి ఉంటే మేము రాము" అని కాంగ్రెస్ తెగేసి చెప్పడం ప్రభుత్వం , విపక్షాల మధ్య పెరిగిన తీవ్రమైన వైరాన్ని స్పష్టం చేస్తోంది. ఏకపక్షంగా సాగుతుందనుకున్న వర్షాకాల సమావేశాలలో ప్రతిపక్షం తీవ్రమైన ప్రతిఘటనను ఎదురొడ్డి నిలిపింది. ప్రజా సమస్యలను, విద్యార్థుల ఆక్రోశాన్ని పార్లమెంట్ అజెండాగా మార్చడంలో విపక్షాలు సాధించిన ఈ విజయం రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంట్‌లోనూ, బయట కూడా మరిన్ని సవాళ్లు విసిరే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గ్రాఫిక్స్ అన్న వాళ్లే తలదించుకునేలా అమరావతి

రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు.

### గ్రాఫిక్స్ అన్నవాళ్లే తలదించుకుంటారు

అమరావతి నిర్మాణ ప్రణాళికలను 'గ్రాఫిక్స్' అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరోజు ప్రారంభమైన ఈ రాజమార్గమే వారికి సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పరువును మంటగలిపారని విమర్శించారు.

### రైతుల ఉద్యమం చారిత్రాత్మకం

అమరావతి కోసం రైతులు చేసిన పోరాటాన్ని చంద్రబాబు కొనియాడారు. "చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం ఏదైనా ఉందంటే అది అమరావతి రైతుల ఉద్యమమే. మీరు పడిన కష్టాలు నేను కళ్లారా చూశాను. మీకు అండగా నిలవడానికి పార్టీ ఖాతాలో డబ్బులు లేని సమయంలో నేను జోలె పట్టి డబ్బులు వసూలు చేసి న్యాయపోరాటానికి సహకరించాను. నా భార్య సైతం తన చేతి గాజులు తీసి ఉద్యమానికి విరాళంగా ఇచ్చింది. అలాంటి మీ త్యాగాల పునాదులపైనే ఈ రాజధాని మళ్లీ నిలబడుతోంది. మీ పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చిన్న చిన్న న్యాయపరమైన అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టును ఆపాలని చూసినా, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని హైకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

### ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి

అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక అద్భుతమైన భవిష్యత్ దర్శనమని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రధాన సూత్రాలతో దీనిని నిర్మించనున్నట్లు తెలిపారు.

1. నో పోల్స్ సిటీ: రోడ్లపై కరెంట్ స్తంభాలు, వైర్లు కనిపించకుండా అండర్‌గ్రౌండ్ డక్ట్ వ్యవస్థ.
2. బ్లూ సిటీ: కృష్ణా, గోదావరి జలాలతో నగరం మొత్తం నీటి వనరులతో కళకళలాడటం.
3. గ్రీన్ సిటీ: 50 శాతానికి పైగా పచ్చదనంతో, అత్యుత్తమ జీవవైవిధ్యంతో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడం.
4. గ్రీన్ ఎనర్జీ: సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలతో 'నెట్ జీరో కార్బన్' నగరంగా తీర్చిదిద్దడం.
5. నాలెడ్జ్ ఎకానమీ: డీప్ టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, ఉన్నత విద్యాసంస్థలతో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మార్చడం. ఈ ఐదు సూత్రాలతో అమరావతిని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోని టాప్-5 రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈరోజు వేసింది మొదటి అడుగేనని, ఇకపై అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను నెరవేర్చే సంకల్ప సిద్ధికి కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

### "అనే నేను" - ప్రతి పౌరుడూ సైనికుడే

2047 నాటికి భారతదేశం వికసిత భారత్‌గా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఈ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరూ '.. అనే నేను' (మీ పేరు చెప్పుకుని) అని ఒక సంకల్పం తీసుకోవాలి. మీ అభివృద్ధి, మీ కుటుంబం, మీ రాష్ట్రం, మీ దేశం కోసం ఏం చేస్తారో ప్రతిజ్ఞ చేయాలి. ఆ సంకల్పాన్ని ప్రతిరోజూ గుర్తుచేసుకుంటూ పనిచేయాలి. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం అంటే యుద్ధాలు చేయడం కాదు. రైతు బాగా పంట పండిస్తే, విద్యార్థి బాగా చదువుకుంటే, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో రాణిస్తే అదే నిజమైన దేశభక్తి" అని స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, తిరంగా ర్యాలీలతో స్ఫూర్తిని నింపాలని కోరారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగం చివర్లో, ఈ రహదారి ప్రారంభోత్సవం అభివృద్ధి ప్రస్థానంలో తొలి అడుగు మాత్రమేనని, ఇక్కడి నుంచి ప్రతి రోజూ అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకున్న రైతులు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతాకీ జై, తెలుగు తల్లికి జై, జై అమరావతి" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు ఫ్రీగా ఆటోమేటిక్ కుట్టుమిషన్లు

ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు పేరుతో చేపట్టిన ఈ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.19 లక్షల మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించనున్నారు.తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 కుట్టుమిషన్ల చొప్పున పంపిణీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో కుట్టుమిషన్ విలువ రూ.12 వేలు కాగా, లబ్ధిదారుల నుంచి ఎలాంటి మొత్తం వసూలు చేయకుండా 100 శాతం సబ్సిడీపై అందజేయనున్నారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే అర్హులైన బీసీ మహిళలు ఆగస్ట్ 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.లబ్ధిదారుల ఎంపికలో పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల ప్రకారం ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేవలం కుట్టుమిషన్లు పంపిణీ చేయడమే కాకుండా వాటిని సరిగ్గా వినియోగించుకునేలా అవసరమైన శిక్షణను కూడా అందించనున్నారు. మహిళలను ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి పొన్నం పేర్కొన్నారు.మొదటి దశలో 1.19 లక్షల మంది మహిళలకు అవకాశం కల్పించనున్నారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి అదనపు లబ్ధిదారులకు ప్రయోజనం అందించే అంశాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించనుంది. ఇంటి వద్ద నుంచే కుట్టు పనులు చేసుకుంటూ ఆదాయం సంపాదించేందుకు ఈ పథకం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## బీఆర్ఎస్ కట్టిన ఇండ్ల కంటే

# మూడింతల ఇళ్లు నిర్మిస్తాం

హైదరాబాద్ మహానగరంలో పెద్ద పెద్ద టవర్స్ పక్కనే పేదలకు కూడా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి ఆచరణలోకి తెచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

### క్యూర్ పరిధిలో 51వేల దరఖాస్తులు

హస్తం పార్టీ రాష్ట్ర ప్రజలకు నేస్తమని మంత్రి గుర్తుచేస్తూ ఈ ప్రభుత్వం తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియగా చేపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తొలివిడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి సంకల్పించామని దీనికి సంబంధించి ఇప్పటి వరకు 51 వేల దరఖాస్తులు వచ్చాయని, మరో రెండు రోజుల్లో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందని అన్నారు. ఆ కార్యక్రమం తర్వాత అందరి సమక్షంలో ఎటువంటి లాలూచీలు లేకుండా పారదర్శకంగా మంత్రులతో సైతం ఎవరి సిఫార్సులు లేకుండా అందరి ముందు లక్కి డిప్ తీసి ఇళ్లను కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. లబ్ధిదారులకు ముందే ఇళ్ల వివరాలను అందిస్తాం కాబట్టి వారు దగ్గరుండి కాంట్రాక్టర్ తో నాణ్యంగా తమ ఇళ్ళను కట్టించుకోవచ్చునని సూచించారు .ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని గత ప్రభుత్వ పాలకులు జీర్ణించుకోలేక కక్షపూరితంగా గుడ్డ కాల్చి నెత్తిన వేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.

### మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తాం

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ గత ప్రభుత్వం పదేళ్లలో నిర్మించిన ఇళ్ల కంటే మరో రెండున్నర ఇళ్లలో మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తామని ,అది చేయకపోతే తాను శాసనసభకు పోటీ చేయనని మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గతంలోనే ఈ ఛాలెంజ్ విసిరినప్పటికీ కిండర్ కింగ్ దీన్ని స్వీకరించలేదని, ఆయన నుంచి ఎటువంటి స్పందన లేదని అన్నారు. అంతేగాక సొల్లు పురాణం సొల్లు కథలు చెబుతూ పేదలను పేదల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని అవి ప్రభుత్వ భూములు కాకపోతే రెండు రోజుల్లోనే ఆ భూములపై నిషేధం తొలగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

### తొలి విడత లక్షఇళ్ల నిర్మాణాలు లక్ష్యం

దశాబ్దాల పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చే కార్యక్రమానికి నేటితో శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం. కూకట్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ, పైలాన్ ఆవిష్కరించారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో ప్రజా ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ తొలి విడత లక్ష నిర్మాణాలకు ఈ రోజు కూకట్‌పల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేసి, పైలాన్ ఆవిష్కరించారు. గత బీఆర్ఎస్ పాలనలో పేదవారు హైదరాబాద్ లో ఉండొద్దని అంటరానివారిగా చూశారు. అందుకే హైదరాబాద్‌కు దూరంగా అరకొరగా ఇండ్లను నిర్మించి వదిలేశారు.కానీ ఈ ప్రభుత్వంలో హైదరాబాద్‌లో ఎకరం రెండు వందల కోట్లు ఉన్నా కూడ, పేదలు నివసించే చోటనే అనువైన స్థలం చూసి, పేదవాడు కాలర్ ఎగరేసుకునే విధంగా, ఆత్మగౌరవంగా బ్రతకాలని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌ని హైదారాబాద్ నడి ఒడ్డుప ప్రైమ్ ఏరియాలలో నిర్మించి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## హిందూ - ముస్లింలు ఇద్దరూ

# నాకు రెండు కళ్లలాంటి వారు

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చదువుకోవాలి. ఆ తర్వాత నుంచి విద్యార్థులు స్కిల్స్ పై దృష్టి సారించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్కిల్స్ ఉంటే ఉద్యోగావకాశాలకు కొదవలేదు. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయి'అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'స్కిల్స్‌లో యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతోనే ఐటీఐలను ఏటీసీలుగా మార్చు చేశాం. పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చాం. నైపుణ్యం ఉంటే భవిష్యత్తు మారుతుంది. ఎంతో కష్టపడుతున్న చిన్న చిన్న కుటుంబాల నుంచి ఎంతగానే కృషి చేసి ఈ ఉద్యోగాలు సాధించిన వారు అందిరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

### సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీలకు ప్రాధాన్యత

'మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను తొలగించాలన్న ప్రయత్నాలు జరిగాయి. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదు. సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వల్ల మైనారిటీలకే ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారు'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.'గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ -1 తో పాటు ఉద్యోగ నియామకాలేవీ జరగలేదు. గ్రూప్ - 1 కు సంబంధించి ఒకసారి ప్రయత్నం జరిగినప్పటికీ పల్లీ బఠానీల్లా పరీక్షా పత్రాలను మార్కెట్ లో విక్రయించారు. గ్రూప్ -1, 2 లాంటి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయాలంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అర్హత కలిగిన వారు సభ్యులుగా ఉండాలి. అనామకులను సర్వీసు కమిషన్‌లో నియమించారు'అని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

### తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశాం

'ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌తో పాటు నిపుణులతో సమాలోచనలు జరిపి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశాం. రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను అడ్డుకోవాలని అనేక అడ్డంకులు సృష్టించారు. మీరంతా మా కుటుంబ సభ్యులుగా భావించి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఉద్దండులైన న్యాయవాదులను నియమించి పోరాటం చేసి నియామకాలను పూర్తి చేశాం'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , మహమ్మద్ అజారుద్దీన్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీజీఎంఆర్ఈఐఎస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆ స్థలాలు ఎక్కడికీ పోవు.. నేను హామీ ఇస్తున్నా

- కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- పేదలకు వారు నివసించే ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించి ఇస్తామని వెల్లడి
- ఇందిరమ్మ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేయాలని మంత్రులకు ఆదేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో నిషేధిత జాబితాలో (22ఏ) చేర్చిన భూముల విషయంలో హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కోర్టు కేసుల కారణంగా మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చిన సందర్భాల్లో, వివాదంలో లేని భూములకు బై-నంబర్లు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో కోర్ అర్బన్ (క్యూర్) ప్రాంత పరిధిలో నిర్మించనున్న 'ఇందిరమ్మ ఇండ్లు (టవర్స్)' నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 22ఏ భూముల సమస్యపై కీలక హామీ ఇచ్చారు. "ఏదైనా కారణంగా మీ భూమి 22ఏ జాబితాలోకి చేరితే, కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవు. నేను హామీ ఇస్తున్నా. కోర్టు కేసుల్లో ఉన్న కొంత భూమి కోసం మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో పెట్టారు. ఆ వివాదాస్పద భూమిని పక్కనపెట్టి, మిగతా వాటికి బై-నంబర్లు ఇచ్చి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తాం" అని స్పష్టం చేశారు. కూకట్‌పల్లిలో 11 ఎకరాల అత్యంత విలువైన స్థలంలో పేదల కోసం ఇందిరమ్మ టవర్స్ నిర్మించడం గొప్ప సంకల్పమని సీఎం అన్నారు. నగరంలో నిరుపేదలు ఎక్కడ నివసిస్తుంటే అక్కడే వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణానికి అయ్యే వ్యయంలో లబ్ధిదారులు ఐదారు లక్షలు భరిస్తే, నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించే హక్కు కూడా వారికి ఉంటుందన్నారు.పేదలపై భారం తగ్గించేందుకు ఈ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా రద్దు చేయాలని వేదికపైనే మంత్రులకు సూచించారు. మొదటి విడతలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఎల్బీనగర్ వంటి వలస కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, గత ప్రభుత్వంలోని ఏ పథకాన్నీ ఆపలేదని, అదనంగా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. రెండేళ్లలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. కూకట్‌పల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి తాను రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.

# నేను మాజీ సీఎంను..
# ఇంతగా అవమానించాలా.?

## - ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్

- చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ
- బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్
- బీసీ, మైనారిటీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారని విమర్శ



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాను జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు.ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహావృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు. "ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపాడని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్పైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని ఆరోపించారు.దాడికి గురైన విరూపాక్షి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, అర్ధరాత్రి 2:45 గంటలకు వందల మంది పోలీసులు దొంగల్లా ఆయన ఇంటిపై పడి, తలుపులు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లు అరెస్టు చేశారని జగన్ మండిపడ్డారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 38 మందిపై మూడు వేర్వేరు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్‌లో రెండుసార్లు చేర్చడం చూస్తే, కేసు ఎంత కట్టుకథో అర్థమవుతోందన్నారు. ఈ ప్రభుత్వం బీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వాన్ని అణిచివేసేందుకు కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ యాక్సిడెంట్‌ను హత్యాయత్నంగా చిత్రీకరించడం, మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై కిడ్నాప్ కేసు పెట్టడం, కారుమూరు సునీల్‌పై అక్రమ కేసులు బనాయించడం వంటివి ఇందులో భాగమేనని విమర్శించారు.

# 'సర్' పేరుతో మోసపూరిత కాల్స్, ఎస్సెమ్మెస్‌లు

### - ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది. "ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

# తెలంగాణలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- నకిలీలను అరికట్టేందుకు 9 రకాల భద్రతా ఫీచర్ల జోడింపు
- సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అధికారిక ప్రారంభం
- క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్, యూవీ లోగో వంటి అత్యాధునిక ఫీచర్లు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రేషన్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు నకిలీ కార్డులకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసేందుకు సిద్ధమైంది. మొత్తం తొమ్మిది రకాల సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించిన ఈ కార్డుల పంపిణీని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రారంభించనున్నారు. సంగారెడ్డి వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించి, సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ ఈ నూతన కార్డులను అందుబాటులోకి తీసుకువస్తోంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఈ కార్డులలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అధికారిక సంతకం, తెలంగాణ ప్రభుత్వ అధికారిక హోలోగ్రామ్‌తో పాటు, స్పర్శతో గుర్తించేలా "గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ" అనే అక్షరాలు ఉంటాయి. సాధారణ ముద్రణతో నకిలీ చేయడానికి వీలులేని మైక్రోటెక్స్ట్, ప్రత్యేక కోణంలో చూసినప్పుడు మాత్రమే కనిపించే 'గో టీజీ', 'ఒరిజినల్' వంటి పదాలను కూడా ఇందులో పొందుపరిచారు.వీటితో పాటు, కాంతికి ఎదురుగా ఉంచినప్పుడు కనిపించే వాటర్‌మార్క్ లోగో, అతినీలలోహిత కాంతిలో మెరిసే ఇన్విజిబుల్ లోగో, కార్డు వివరాలను ధ్రువీకరించే ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, గిలోష్ ప్యాటర్న్ వంటి అత్యాధునిక సాంకేతికతను జోడించారు. కరెన్సీ నోట్లు, పాస్‌పోర్టుల తయారీలో అనుసరించే అత్యున్నత భద్రతా ప్రమాణాలను ఈ కార్డుల తయారీలోనూ పాటించడం ద్వారా నకిలీ కార్డుల ముద్రణను పూర్తిగా నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.6 కోట్ల ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు. ఈ నూతన స్మార్ట్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చూడటమే తమ అంతిమ లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఐదు దశాబ్దాల ప్రజాసేవకు ఘన సత్కారం

**కన్నా లక్ష్మీనారాయణ జన్మదినం**

**రాజకీయ స్వర్ణోత్సవ వేడుకలు అంగరంగ వైభవం**

**పదవులు కాదు..**

**ప్రజల విశ్వాసమే అసలైన ఆస్తి**

**రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు**



గుంటూరు(ప్రశ్న న్యూస్) ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సీనియర్ రాజకీయ నాయకుడు, సత్తెనపల్లి ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు గుంటూరులో ఘనంగా జరిగాయి. కన్నా అభిమానులు, అనుచరులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన రాజకీయ స్వర్ణోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా సాగాయి.జన్మదినాన్ని పురస్కరించుకుని సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భారీ కేక్‌ను కన్నా లక్ష్మీనారాయణ కట్ చేశారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేరింతల మధ్య వేడుకలు సాగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు సత్తెనపల్లి నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలుచోట్ల అభిమానులు టపాసులు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

### రాజకీయమే బాధ్యత.. ప్రజాసేవే లక్ష్యం

కన్నా లక్ష్మీనారాయణ ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని పలువురు నాయకులు కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన అనేక కీలక పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించారని పేర్కొన్నారు. 1973లో ఎన్ఎస్‌యూఐ గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ప్రారంభమైన రాజకీయ ప్రయాణం ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎదిగే స్థాయికి చేరిందన్నారు.
1989, 1994, 1999, 2004లో పెదకూరపాడు నుంచి, 2009లో గుంటూరు వెస్ట్ నుంచి, 2024లో సత్తెనపల్లి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం ఆయనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని నేతలు పేర్కొన్నారు. నియోజకవర్గాలు మారినా,



రాజకీయ పరిస్థితులు మారినా కన్నాపై ప్రజల అభిమానం మాత్రం మారలేదన్నారు.

### ఆరుసార్లు గెలుపు సాధారణం కాదు

ఒక్కసారి ఎన్నికల్లో విజయం సాధించడమే కష్టంగా ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం అసాధారణమని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. కన్నా రాజకీయ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఐదు దశాబ్దాల ప్రజాజీవితం ఆయనకు అతిపెద్ద రాజకీయ విశ్వవిద్యాలయమని పేర్కొన్నారు.

### ఎన్నో శాఖల్లో తనదైన ముద్ర

మంత్రిగా పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్, గృహ నిర్మాణం, వ్యవసాయం తదితర కీలక శాఖలను నిర్వహించిన కన్నా లక్ష్మీనారాయణ తనదైన ముద్ర వేశారని నేతలు గుర్తుచేశారు. 2018--20 మధ్య రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పార్టీకి నాయకత్వం వహించారని తెలిపారు. ఏ బాధ్యత అప్పగించినా పూర్తయ్యే వరకు అవిశ్రాంతంగా పనిచేయడం ఆయన ప్రత్యేకత అని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

### కూటమి ఏర్పాటులో కీలక పాత్ర

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూటమి ఏర్పాటులో కన్నా లక్ష్మీనారాయణ పాత్ర కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాజకీయంగా భిన్నమైన పరిస్థితుల్లోనూ ప్రజలతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగించారని తెలిపారు. రాష్ట్ర విభజన జరగకుండా ఉండి



ఉంటే కన్నా లక్ష్మీనారాయణను ముఖ్యమంత్రిగా చూసే అవకాశం ఉండేదని మాజీ మంత్రి రఘువీరారెడ్డి వ్యాఖ్యానించారు.

### ప్రతి ఊరిలోనూ అభిమాన వర్గం

కన్నా లక్ష్మీనారాయణకు ప్రతి ఊరిలోనూ స్వంత అభిమాన వర్గం ఉందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం మరిన్ని దశాబ్దాలు కొనసాగాలని ఆకాంక్షించారు. కన్నా లక్ష్మీనారాయణ ప్రజలకు అందించిన సేవలను పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కూటమి నేతలు కొనియాడారు.

### బ్రహ్మానందానికి సన్మానం

వేడుకల్లో సినీ నటుడు బ్రహ్మానందాన్ని ఘనంగా సన్మానించారు. తన సొంత నియోజకవర్గమైన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కావడం, అదే రోజు ఆయన జన్మదినం కావడంతో ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని బ్రహ్మానందం తెలిపారు.

### 'ప్రజల విశ్వాసమే అసలైన ఆస్తి'

రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావని, ప్రజల విశ్వాసమే శాశ్వతమని పలువురు నేతలు పేర్కొన్నారు. "రాజకీయమంటే పదవి కాదు.. బాధ్యత. అధికారం కాదు.. ప్రజాసేవ. ఐదేళ్ల ప్రయాణం కాదు.. జీవితకాల నిబద్ధత" అంటూ కన్నా ప్రస్థానాన్ని కొనియాడారు. కార్యకర్తల అభిమానం, ప్రజలతో ఆత్మీయ అనుబంధమే ఆయన సంపాదించుకున్న అసలైన ఆస్తి అని పేర్కొన్నారు.
టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభిమానులు, అనుచరులు భారీగా హాజరై కన్నా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

# గంజాయి.. సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి

**పార్వతీపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ మాధవ్‌రెడ్డి వార్షిక తనిఖీ**

**కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి, సాక్ష్యాలు పక్కాగా సేకరించాలి**

**విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజలకు భరోసా కల్పించాలి**



పార్వతీపురం(ప్రశ్న న్యూస్) గంజాయి, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళలపై నేరాల నియంత్రణపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్‌రెడ్డి ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం పార్వతీపురం రూరల్ పోలీస్‌స్టేషన్, రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు.ఎస్పీకి అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, రూరల్ సర్కిల్ సీఐ రంగనాథం, ఎస్సై రాజేష్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.

### రికార్డుల పరిశీలన..

రూరల్ పోలీస్‌స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌వో, రైటర్, కంప్యూటర్, సిబ్బంది గదులు, కేసు ప్రాపర్టీ భద్రపరిచే గదులను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను కూడా తనిఖీ చేశారు. విలేజ్ హిస్టరీ షీట్లు, రిసెప్షన్ రిజిస్టర్, జనరల్ డైరీ, సెంట్రీ బుక్, బీట్ బుక్స్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, కేడీ చెక్ రిజిస్టర్, క్రైమ్ అబ్స్ట్రాక్ట్, చార్టులు, సీడీ ఫైళ్లను పరిశీలించారు.స్టేషన్‌లో నమోదై దర్యాప్తులో ఉన్న కేసులతోపాటు వివిధ న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల వివరాలను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిందితులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాలు సేకరించాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, రూరల్ సర్కిల్ సీఐ రంగనాథం, ఎస్సై రాజేష్, సీసీ సంతోష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనం మెచ్చిన జననాయకుడు కన్నా

**కొత్త తరానికి ఆయన రాజకీయ ప్రస్థానం ఓ ఎన్సైక్లోపీడియా**

**గుంటూరు పశ్చిమ: ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు(ప్రశ్న న్యూస్) జనం మెచ్చిన జననాయకుడు, కొత్త తరానికి స్ఫూర్తి కన్నా లక్ష్మీనారాయణ అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవా అనుభవం కొత్త తరానికి ఓ ఎన్సైక్లోపీడియా వంటిదని పేర్కొన్నారు. గురువారం గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహించిన సత్తెనపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.అంతకుముందు కన్నవారితోటలోని కన్నా లక్ష్మీనారాయణ నివాసానికి వెళ్లిన గళ్ళా మాధవి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.కన్నా లక్ష్మీనారాయణ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననాయకుడని గళ్ళా మాధవి కొనియాడారు. రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుల్లో కన్నా ఒకరన్నారు. ఆయన ఒక కులానికో, ప్రాంతానికో, పార్టీకో పరిమితమైన నాయకుడు కాదని.. ప్రజలందరి ఆదరణ పొందిన మహోన్నత వ్యక్తిత్వమని పేర్కొన్నారు.పాత తరం నాయకుల అనుభవ సంపదను కొత్త తరానికి అందిస్తున్న నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ అని గళ్ళా మాధవి అన్నారు. ఆయన ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవా దృక్పథం, అనుభవం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. రాజకీయాల్లో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజలతో మమేకమై ముందుకు సాగిన తీరు యువ నాయకులకు స్ఫూర్తిదాయకమన్నారు.గతంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి కన్నా లక్ష్మీనారాయణ ప్రజాప్రతినిధిగా సేవలందించారని గళ్ళా మాధవి గుర్తుచేశారు. అదే నియోజకవర్గం నుంచి ప్రస్తుతం ప్రజాప్రతినిధిగా సేవ చేసే అవకాశం తనకు రావడం కన్నా ఆశీర్వాద ఫలితంగా భావిస్తున్నానని అన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని, కన్నా లక్ష్మీనారాయణ చూపిన మార్గంలోనే ముందుకు సాగుతానని తెలిపారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన అనేక అభివృద్ధి పనుల్లో, శిలాఫలకాల్లో, ప్రజా మౌలిక వసతుల్లో కన్నా లక్ష్మీనారాయణ ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ప్రజాప్రతినిధికి స్ఫూర్తిదాయకమన్నారు.సమాజ సేవ, ప్రజా సంక్షేమంలో కన్నా చూపిన నిబద్ధత ఆదర్శంగా తీసుకుని తాము కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు గళ్ళా మాధవి తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి, రాజకీయాల్లోనూ ప్రజాసేవలోనూ మరెన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకల రిహార్సల్స్

**- అమరావతి పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆకట్టుకున్న కవాతు**

**- 12 కంటింజెంట్లు.. పలు బృందాల బ్యాండ్ ప్రదర్శనలు-25 శాఖల ప్రగతిని చాటిన శకటాలు**

గుంటూరు(ప్రశ్న న్యూస్) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అమరావతి పెరేడ్ గ్రౌండ్స్ వేదికగా గురువారం నిర్వహించిన ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్ అంగరంగ వైభవంగా సాగాయి. జాతీయ పతాకం, కవాతు బృందాలు, బ్యాండ్ ప్రదర్శనలు, వివిధ ప్రభుత్వ శాఖల శకటాలతో పెరేడ్ గ్రౌండ్స్ సందడిగా మారింది. ప్రధాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత క్రమబద్ధంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.రాజకుమారి చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌గా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ సమన్వయ అధికారిగా వ్యవహరించారు. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు ఏఎస్పీ యు.విభూ కృష్ణ పెరేడ్ కమాండర్‌గా, 14వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.మహబూబ్ బాషా పెరేడ్ సెకండ్ ఇన్‌కమాండ్‌గా, 14వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవేంద్ర పెరేడ్ అడ్జుటెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు.

### 12 కంటింజెంట్ల కవాతు

ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్‌లో మొత్తం 12 కంటింజెంట్లు పాల్గొన్నాయి. కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్, కాకినాడ ఏపీఎస్పీ మూడో బెటాలియన్, కర్ణాటక రాష్ట్ర పోలీస్, సీఆర్‌పీఎఫ్, విజయనగరం ఏపీఎస్పీ ఐదో బెటాలియన్, విశాఖపట్నం ఏపీఎస్పీ 16వ బెటాలియన్ బృందాలు కవాతులో పాల్గొన్నాయి. వీటితో పాటు బాలుర, బాలికల ఎన్‌సీసీ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనిక్ వెల్ఫేర్ శాఖ బృందాలు ప్రదర్శనలో



పాల్గొన్నాయి.

### ఆకట్టుకున్న బ్యాండ్ ప్రదర్శనలు

బ్యాండ్ బృందాల్లో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భాకర్‌పేట, అనంతపురం, విశాఖపట్నం ఏపీఎస్పీ బెటాలియన్లతో పాటు హైదరాబాద్ ఏపీ యూనిట్ ఎస్ఏఆర్‌సీపీ బృందం పాల్గొంది. మంగళగిరి ఏపీఎస్పీ బ్యాండ్ పైప్ బ్యాండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.

### 25 శాఖల శకటాలు

రాష్ట్ర ప్రభుత్వంలోని 25 శాఖలకు సంబంధించిన ప్రగతిని వివరించే శకటాలను ప్రదర్శించారు. ఆయా శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను



రూపొందించారు. ప్రధాన వేడుకల్లో ప్రదర్శన నిర్వహించే ముందు వాటి అమరిక, సమయపాలన, కదలికలను అధికారులు పరిశీలించారు.

### ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు

ప్రోటోకాల్‌ను అనుసరిస్తూ నిర్ణీత సమయానికి అనుగుణంగా ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, సమాచార పౌర సంబంధాల శాఖ ఇన్‌చార్జి సంచాలకులు బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రధాన వేడుకలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు రిహార్సల్స్ ద్వారా ఏర్పాట్లను సమీక్షించారు.

# హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు

**- హిందు సమాజంపై అనుచిత వ్యాఖ్యల కారణంగా సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో రమణ మూర్తి పై ఎఫ్ఐఆర్**

సరూర్ నగర్ (ప్రశ్న న్యూస్) హిందు మత ఇతిహాసాలను వక్రీకరించి, హైందవ సమాజం మనోభావాలను దెబ్బతీసేలా దేవి దేవతల అవమానకరమైన రీతిలో వ్యవహరించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని రాష్ట్రీయ వానర సేన గోరక్ష విభాగం అధ్యక్షులు శ్రీరామ్ కుమార్ జోషి హెచ్చరించారు.

ఇటీవల హైందవ సంస్కృతిని, హిందు దేవుళ్లపై అసభ్యకరమైన పదాలతో దూషించిన రమణమూర్తి పై సరూర్ నగర్లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, 851/ 2026 కేసు నమోదు చేయించిన అనంతరం మాట్లాడుతు హిందు హితిహసాలను, పవిత్ర గ్రంథాలపై వక్రీకరణ వ్యాఖ్యలు ఎవరు చేసినను ఉపేక్షించేది లేదని ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో హిందు వ్యతిరేక పాలన నడుస్తుందని, హిందు వ్యతిరేకులపై కఠిన చర్యలు చేపట్టకపోతే ప్రభుత్వాని మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని గర్జిస్తు ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.



అయితే గతంలోనే జనహర్ష రమణమూర్తి అలియాస్ విజయ విహారం రమణమూర్తి అనే వ్యక్తి హిందు వ్యతిరేక వ్యాఖ్యలు అనేకం చేసిన విషయాన్ని గుర్తు చేస్తు రమణమూర్తిపై మలక్ పేట పోలీస్ స్టేషన్ లో కూడా ఎఫ్ఐఆర్ నమోదు అయినట్లు తెలిపారు.


## CHANGE OF NAME

I hereby state that my name is Nimmakayala Ram Charan Tej. However, my name has been mistakenly recorded as N. Charan Tej on my Aadhaar Card.My full name, Nimmakayala Ram Charan Tej, is correctly recorded on my 10th Class Certificate and Birth Certificate. Therefore, I am making this declaration to request that the name currently recorded as N. Charan Tej on my Aadhar Card be corrected to my full name, Nimmakayala Ram Charan Tej.

Henceforth, I shall use my full name in all my official documents.

# కేసీఆర్ బావమరిది శ్రీనివాస్ రావు కన్నుమూత

## హాజరైన కేటీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి





మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బావ మరిది శ్రీనివాసరావు అనారోగ్యంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సుచిత్రలోని నివాసానికి శ్రీనివాస్ రావు భౌతిక కాయాన్ని తరలించారు.సుచిత్రలోని నివాసానికి కేటీఆర్,ఎమ్మెల్యే మల్లారెడ్డి,పలువురు బీఆర్ఎస్ నాయకులు.. చేరుకొని శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కేటీఆర్ సుచిత్రకు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# పోలీస్ రిక్రూట్మెంట్ లో జిల్లాకు అన్యాయం

## - బిజెపి నేతలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, తిరుమల్ రెడ్డి



మేడ్చల్( ప్రశ్న న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాలకు సంబంధించి జారీచేసిన నోటిఫికేషన్ లో జిల్లాకు అన్యాయం జరుగుతోందని బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరుమల్ రెడ్డి తెలిపారు. జిల్లా ప్రెస్ క్లబ్ లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి మేడ్చల్ హైదరాబాద్ యాదాద్రి భువనగిరి జిల్లాల నిరుద్యోగులకు అవకాశం లేదన్నారు. దీనివల్ల జిల్లాలోని వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడం లేదన్నారు. ఇతర జిల్లాల్లో నాన్ లోకల్ కింద కేవలం ఐదు శాతం మాత్రమే కోట ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా ఉద్యోగాలు ఇవ్వడం లేదని, పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగులకు అందరికీ అవకాశం లేకుండా చేస్తుందని వారు విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేస్తుందని ఆశతో నిరుద్యోగులు ఏళ్ల తరబడి హైదరాబాదులో నీ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్నారని, పోలీసు ఉద్యోగాలకు అవకాశం లేకపోవడంతో నిరూత్సాహానికి గురవుతున్నారన్నారు. అంతేగాక కోచింగ్ కు ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మేడ్చల్ జిల్లాకు కూడా అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే నిరుద్యోగులతో కలిసి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఇంద్రకీలాద్రిపై ఇక మొబైల్ నిషేధం



విజయవాడ(ప్రశ్న న్యూస్) ఇంద్రకీలాద్రిపై భక్తుల భద్రత, రద్దీ నియంత్రణకు ఆలయ అధికారులు కీలక సంస్కరణలు చేపట్టారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో సీనా నాయక్ ఆదేశాల మేరకు ప్రధాన స్కానింగ్ పాయింట్ వద్ద కొత్త భద్రతా గేటును ఏర్పాటు చేసి తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు. ఇకపై ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లను తీసుకెళ్లడాన్ని పూర్తిగా నిషేధించారు.

### స్కానింగ్ వద్దే కఠిన తనిఖీలు..

భక్తులు క్యూ లైన్లలోకి ప్రవేశించే ముందే తమ మొబైల్ ఫోన్లను దేవస్థానం ఏర్పాటు చేసిన కౌంటర్లలో తప్పనిసరిగా డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

స్కానింగ్ గేటు దాటి ఒక్క మొబైల్ ఫోన్ కూడా లోపలికి వెళ్లకుండా హోంగార్డులు, అజైల్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షించనున్నారు. భద్రతా తనిఖీల్లో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

### కౌంటర్లలో మార్పులు..

భక్తుల రద్దీని నియంత్రించడంతో పాటు దర్శనం మరింత సులభతరం చేసేందుకు దర్శన లైన్లు, దర్శన టికెట్ల జారీ కౌంటర్లు, ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ కౌంటర్లను పునర్వ్యవస్థీకరించారు. ప్రవేశ ద్వారం నుంచి భక్తులు ఎలాంటి గందరగోళానికి గురికాకుండా నేరుగా అమ్మవారి దర్శనానికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు.

### భక్తులకు విజ్ఞప్తి..

కొత్త నిబంధనలకు భక్తులు సహకరించాలని దేవస్థానం అధికారులు కోరారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లను కౌంటర్లలో డిపాజిట్ చేయడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు ముందుగానే అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. భద్రతా సిబ్బందికి సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### భద్రతకు పెద్దపీట..

రద్దీ సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శన ప్రక్రియను క్రమబద్ధీకరించడంతో పాటు భద్రతా ప్రమాణాలను మరింత పెంచే దిశగా ఈ మార్పులు చేపట్టినట్లు దేవస్థానం వర్గాలు తెలిపాయి. ఇంద్రకీలాద్రిపై భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నాయి.

# కొత్త పింఛన్లకు దరఖాస్తులు చేసుకోవాలి

## - అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

## - మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ సర్కిల్, మేడ్చల్ పట్టణ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అనే ఉద్దేశంతో అర్హులైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

### ప్రాధాన్యతా వర్గాలు

వితంతువులు – నెలకు ?2,016
దివ్యాంగులు – నెలకు ?4,016
ఒంటరి మహిళలు – నెలకు ?2,016
ఈత/కల్లు గీత కార్మికులు – నెలకు ?2,016
చేనేత కార్మికులు – నెలకు ?2,016
ఫైలేరియా బాధితులు
డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు
తలసేమియా, సికిల్‌సెల్, హీమోఫిలియా వంటి రక్తసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అర్హులు

### ప్రధాన అర్హతలు

**వితంతువులు:**

18 సంవత్సరాలు పైబడిన వారు అర్హులు. భర్త మరణ ధృవీకరణ పత్రం అవసరం.

**ఒంటరి మహిళలు:** విడాకులు పొందిన వారు, భర్త వదిలివేసిన వారు, కనీసం ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ కాలంగా వేరుగా నివసిస్తున్న వారు అర్హులు. గ్రామీణ ప్రాంతాల్లో అవివాహిత మహిళలకు 30 సంవత్సరాలు, పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు పైబడిన వారికి అర్హత ఉంటుంది.

**దివ్యాంగులు:** వయస్సుతో సంబంధం లేకుండా అర్హత ఉంటుంది. సదరం /యూ ఢీ ఐ ఢీ సర్టిఫికెట్ అవసరం.

ఈత/కల్లు గీత కార్మికులు:

50 సంవత్సరాలు పైబడిన వారు, సంబంధిత సహకార సంఘ సభ్యత్వ ధృవీకరణ కలిగి ఉండాలి.

**చేనేత కార్మికులు:** 50 సంవత్సరాలు పైబడిన వారు అర్హులు. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ ధృవీకరణ అవసరం.

**ఫైలేరియా:**వయస్సుతో సంబంధం లేదు. గ్రేడ్–II, గ్రేడ్–III ఫైలేరియా బాధితులకు సంబంధిత వైద్య ధృవీకరణ అవసరం.

**డయాలసిస్:**వయస్సుతో సంబంధం లేకుండా డయాలసిస్ చికిత్స పొందుతున్న అర్హులకు పింఛన్ వర్తిస్తుంది. సంబంధిత ధృవీకరణ పత్రాలు అవసరం.

### సాధారణ అర్హతలు భారత పౌరుడై ఉండాలి.

తెలంగాణ రాష్ట్ర శాశ్వత నివాసి అయి ఉండాలి.
ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలి.
ఇప్పటికే ఇతర ప్రభుత్వ పింఛన్ లేదా స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్ పొందుతున్న వారు అర్హులు కాదు.

### అనర్హతకు సంబంధించిన నిబంధనలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధిక వ్యవసాయ భూమి కలిగి ఉన్న కుటుంబాలు, పెద్ద వ్యాపార సంస్థలు నిర్వహించే కుటుంబాలు, కార్లు/జీపులు/లారీలు వంటి ఫోర్‌వీలర్ వాహనాలు కలిగిన వారు, నిర్దిష్ట ఆదాయ పరిమితిని మించిన కుటుంబాలు తదితరులు అర్హులు కారు. ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్, ప్రైవేట్, ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు కలిగిన కుటుంబాలకు కూడా నిబంధనల ప్రకారం అర్హత ఉండకపోవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం ?1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలకు మించి ఉన్న కుటుంబాలు అనర్హులుగా పరిగణించబడతాయని పేర్కొన్నారు.

### దరఖాస్తు ఎక్కడ చేయాలి.?

చేయూత పథకం కోసం రూపొందించిన సాధారణ దరఖాస్తు ఫారాన్ని చేయూత పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి వివరాలు నమోదు చేసి, అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి మేడ్చల్ పట్టణంలోని సిఎంసీ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని కొడే మహేష్ కురుమ సూచించారు.అర్హత ఉన్న ఒక్కరూ అవకాశం కోల్పోకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు సంబంధిత అధికారుల వద్ద తాజా అర్హత నిబంధనలు, అవసరమైన పత్రాలను నిర్ధారించుకోవాలని సూచించారు."అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి. సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు" అని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ పేర్కొన్నారు.

# టెట్ పరీక్ష కేంద్రం వద్ద అక్రమ పార్కింగ్ దోపిడీ

## - 'ఒక్క నిమిషం' ఆలస్యంతో అంధకారంలోకి అభ్యర్థుల భవిష్యత్తు

## - మేడ్చల్ జిల్లా కీసరలో ప్రైవేట్ వ్యక్తుల దౌర్జన్యం

## - సమయానికి వెళ్లలేక పరీక్షకు దూరమైన అభ్యర్థులు








కీసర( ప్రశ్న న్యూస్) ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ ) రాసేందుకు వచ్చిన నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రైవేట్ వ్యక్తులు ఆటలాడుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల పరిధిలోని ఒక టెట్ పరీక్షా కేంద్రం వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పరీక్షా కేంద్రంతో ఎలాంటి సంబంధం లేని ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా పార్కింగ్ ఫీజుల పేరిట దౌర్జన్యానికి దిగారు.

### రూ. 50 దోపిడీ... 10 నిమిషాల కాలయాపన

పరీక్ష రాయడానికి వాహనాలపై వచ్చిన అభ్యర్థులు, వారి తల్లిదండ్రుల నుంచి 'శివ గణేష్ పార్కింగ్' పేరిట ముద్రించిన నకిలీ రసీదులు ఇస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. కార్లు/మూడు చక్రాల వాహనాలకు 50, ద్విచక్ర వాహనాలకు 20 చొప్పున బరితెగించి వసూలు చేశారు. ఆన్‌లైన్, నగదు రూపంలో ఈ డబ్బులు గుంజుతుర్రు. ఈ అక్రమ పార్కింగ్ వసూళ్ల కారణంగా పరీక్షా కేంద్రం ఎంట్రెన్స్ వద్ద తీవ్ర వాహన రద్దీ ఏర్పడి, దాదాపు 5 నుండి 10 నిమిషాల సమయం వృథా అయింది.

### కన్నీరు మున్నీరవుతున్న అభ్యర్థులు, తల్లిదండ్రులు

నిమిషాల వ్యవధిలో సమయం మించిపోవడంతో 'ఒక్క నిమిషం నిబంధన' ప్రకారం కనీసం నలుగురు అభ్యర్థులను అధికారులు లోపలికి అనుమతించలేదు. సంవత్సరాల తరబడి రాత్రింబవళ్లు కష్టపడి చదివిన చదువు, తమ భవిష్యత్తు కేవలం ప్రైవేట్ వ్యక్తుల అక్రమ వసూళ్ల దాహానికి బలైపోయిందని బాధితులు రోదించారు. "ఏళ్ల తరబడి పడ్డ కష్టం ఒక్క నిమిషం ఆలస్యంతో బూడిదలో పోసిన పన్నీరైంది" అని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

### పోలీసుల జోక్యం

సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అక్రమంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న వ్యక్తిని ప్రశ్నించగా, ప్రైవేట్ స్థలమని నెపం నెట్టే ప్రయత్నం చేశాడు. దీనిపై బాధితులు రాతపూర్వక ఫిర్యాదు ఇస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద వ్యాపార ధోరణితో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ఇలాంటి ముఠాలపై విద్యాశాఖ, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏనుగులతో ఘర్షణ లేని సహజీవనమే లక్ష్యం

**కుంకీ ఏనుగులతో 70 శాతం తగ్గిన మానవ మరణాలు**

**ఏటా రెండు కుంకీలకు శిక్షణ..**

**'హనుమాన్'తో వేగవంతమైన స్పందన**

**ప్రపంచ ఏనుగుల దినోత్సవ సదస్సులో: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**



విశాఖపట్నం(ప్రశ్న న్యూస్) మానవులు--వన్యప్రాణుల మధ్య సంఘర్షణ లేకుండా సహజీవనం సాగించే పరిస్థితులే నిజమైన అభివృద్ధికి కొలమానమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏనుగుల సంరక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఏజెన్సీ ప్రాంతాలతో పాటు చిత్తూరు జిల్లా పలమనేరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగుల సంచారంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. కర్ణాటక సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి శిక్షణ ఇచ్చామని, వాటి సహకారంతో ఇప్పటివరకు 15 కీలక కార్యకలాపాలు నిర్వహించినట్లు వెల్లడించారు. కుంకీ ఏనుగుల వినియోగంతో అటవీ సరిహద్దు ప్రాంతాల్లో మానవ మరణాలు 70 శాతం వరకు తగ్గడంతో పాటు పంట నష్టం కూడా గణనీయంగా తగ్గిందన్నారు.

### ఏటా రెండు కుంకీలకు శిక్షణ

కుంకీ ఏనుగుల ఏర్పాటులో సహకరించిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, అప్పటి అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోనే కుంకీ ఏనుగులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇప్పటికే శిక్షణ పొందిన 'జయంత్' అనే కుంకీ ఏనుగు పార్వతీపురం మన్యం జిల్లాలో సేవలందిస్తోందన్నారు. ప్రతి ఏడాది రెండు కుంకీ ఏనుగులకు శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

### 'హనుమాన్'తో వేగంగా స్పందన

మానవ--వన్యప్రాణి సంఘర్షణలను సమర్థంగా ఎదుర్కొనేందుకు 2026 మార్చిలో 'హనుమాన్' ప్రాజెక్టును ప్రారంభించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. వేగవంతమైన స్పందన, సాంకేతిక పరిజ్ఞానం, నష్టం నివారణ చర్యలను సమన్వయం చేస్తూ ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా 93 స్పందన వాహనాలు, ఏడు వన్యప్రాణి అంబులెన్సులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించి, 30కిపైగా జంతువులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు.

### 33కి పెరిగిన సంరక్షణ కేంద్రాలు

దేశంలో ఏనుగుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పవన్ పేర్కొన్నారు. 2014 నుంచి ఏనుగుల సంరక్షణ కేంద్రాల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందన్నారు. 'ప్రాజెక్ట్ ఎలిఫెంట్', ఏనుగు కారిడార్ల రక్షణ, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వంటి చర్యలు వాటి పరిరక్షణకు దోహదపడుతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా 150 ఏనుగు కారిడార్లను గుర్తించడం ద్వారా సహజ ఆవాసాల పరిరక్షణకు మరింత బలం చేకూరిందన్నారు.

### '30 జెయింట్ స్టెప్స్' ఆవిష్కరణ

ప్రపంచ ఏనుగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా అటవీశాఖ రూపొందించిన 'ప్రాజెక్ట్ ఎలిఫెంట్--30 జెయింట్ స్టెప్స్' పుస్తకాన్ని పవన్‌కల్యాణ్, కీర్తివర్ధన్ సింగ్ ఆవిష్కరించారు. దక్షిణ భారతదేశంలో ఏనుగుల సంరక్షణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలు, వన్యప్రాణి శాస్త్రానికి సంబంధించిన పలు గ్రంథాలను విడుదల చేశారు. ఏపీ కలంకారీ కళాకారులు రూపొందించిన ప్రత్యేక కళాఖండాన్ని కూడా ఆవిష్కరించారు.

### విద్యార్థులకు బహుమతులు

దేశవ్యాప్తంగా 21,450 పాఠశాలల్లో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఏనుగుల సంరక్షణలో ప్రాణత్యాగం చేసిన ఒడిశాకు చెందిన అటవీశాఖ అధికారి జుగల్ నాయక్‌కు 'గజ గౌరవ్' అవార్డును ప్రదానం చేశారు. సంరక్షణ, అవగాహన, రక్షణ కార్యక్రమాల్లో విశేష సేవలందించిన సిబ్బందిని సత్కరించారు.

# గజ్వేల్‌లో 200 పడకలతో సమగ్ర ద్వితీయ స్థాయి వైద్య సేవలు

**: జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్)గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మాతా--శిశు ఆసుపత్రుల ద్వారా మొత్తం 200 పడకల సామర్థ్యంతో గజ్వేల్, పరిసర ప్రాంతాల ప్రజలకు సమగ్ర ద్వితీయ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైద్య సేవలు, మౌలిక వసతులు, సిబ్బంది కొరత తదితర అంశాలను వెల్లడించారు.

### వివిధ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు

100 పడకల జిల్లా ఆసుపత్రిలో ప్రసూతి, స్త్రీ వైద్య శాస్త్రం, సాధారణ వైద్యం, సాధారణ శస్త్రచికిత్స, చిన్నారుల వైద్యం, ఎముకల వైద్యం, చెవి--ముక్కు--గొంతు వైద్యం, నేత్ర వైద్యం, మత్తు వైద్యం, రేడియాలజీ, దంత వైద్యం, పాథాలజీ తదితర విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర వైద్య సేవలతో పాటు రక్త నిల్వ కేంద్రం, దయాలసిస్, ఉపశమన వైద్యం, ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

### మాతా--శిశు ఆసుపత్రిలో ప్రత్యేక సేవలు

జిల్లా ఆసుపత్రికి అనుబంధంగా పనిచేస్తున్న 100 పడకల మాతా–శిశు ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడంతో పాటు నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో

ఆసుపత్రుల్లో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం, ప్రత్యేక చిన్నారుల సంరక్షణ విభాగం, ప్రయోగశాల పరీక్షలు, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, గుండె విద్యుత్ పరీక్ష, రక్త నిల్వ కేంద్రం వంటి కీలక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రయోగశాలలో సుమారు 50 రకాల పరీక్షలు, టీ--హబ్ పరిధిలో సుమారు 50--55 రకాల పరీక్షలు నిర్వహించే సదుపాయం ఉందన్నారు.అదనంగా ఔషధశాల, టీకాల వైద్యశాలలు, ఉపశమన వైద్యం, దయాలసిస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అవసరమైన వైద్య సేవలు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గజ్వేల్‌లోనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఐసీయూ లేకపోవడంతో అత్యవసర కేసులు ఉన్నత ఆసుపత్రులకుజిల్లా ఆసుపత్రిలో అత్యవసర చికిత్సా విభాగం (ఐసీయూ) అందుబాటులో లేనందున, అత్యంత తీవ్ర పరిస్థితిలో ఉన్న రోగులను మాత్రమే మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు.

### నర్సింగ్ సిబ్బంది కొరత

ఇటీవల సాధారణ బదిలీలలో నర్సింగ్ విభాగానికి చెందిన 13 మంది సిబ్బంది ఒకేసారి బదిలీ కాగా, కేవలం ఇద్దరు మాత్రమే కొత్తగా చేరడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఏర్పడిందని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు.

# ఫుట్ బాల్ కప్ అండర్ 17 పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సిరిసిల్ల విద్యార్థులు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి సుబ్రతో ఫుట్ బాల్ కప్ అండర్ 17 పోటీలలో మహర్షి హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. సిరిసిల్ల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వారి అద్భుత ప్రతిభ కనబరిచి సిరిసిల్ల కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి క్రీడాకారుడికి క్రీడాస్ఫూర్తి ముఖ్యమని, దీంతోనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ బూర శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్వేత, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జోగినపల్లి రవీందర్ రావు, డేవిడ్, అజయ్, సాయి కుమార్, పాఠశాల పి.ఈ.టి అశోక్ కుమార్ అభినందించారు.

# దేశభక్తి, జాతీయ సమైక్యతపై విద్యార్థులకు అవగాహన



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), గజ్వేల్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సేవా భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీ గణపతిరావు మార్గదర్శకత్వంలో, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. వెంకటేష్ సహకారంతో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారులు డా. ఎం. అలివేలు, డా. ఎస్. మహేందర్, డా. వై. రామచంద్రం, డా. పెద్ది రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో యువత పాత్ర ఎంతో కీలకమని నిర్వాహకులు తెలిపారు.విద్యార్థుల్లో దేశం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, సామాజిక స్పృహ, సేవా భావాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందుతుల అరెస్ట్

**- బాధితుల నుండి సుమారు 15 లక్షల వరకు మోసాలు**

**- నిందుతులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలల్లో 28 కి పైగా కేసులు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందుతులను వేములవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డివిస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లోని అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్ (30) సూర్యాపేటకు చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్ కుమార్ (31) అనే వ్యక్తులు మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్సాక్షన్ సెంటర్లకు సంబంధించిన ఫోన్ నంబర్లను గూగుల్, టెలిగ్రామ్ ద్వారా సేకరిస్తు అమాయక బాధితులకు ఫోన్ చేసి, తాము ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారిగా పరిచయం చేసుకుని, పోలీస్ అధికారులకు అత్యవసరంగా హాస్పిటల్ ఖర్చుల కోసం డబ్బులు అవసరమయ్యాయని, వెంటనే ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాలని నమ్మించే వారని, నిందితులు తమ నేరానికి అనుగుణంగా ముందుగానే ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని, తమ సర్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి వారి నంబర్‌ను తీసుకుని, ఆ తర్వాత ఆ నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి, బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారని, డబ్బులు బదిలీ అయిన అనంతరం నిందితులు పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారని తెలిపారు. ఇందులో భాగంగా నిందితులు సాయిచంద్, శరత్ కుమార్‌లు చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి, తాము చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డిగా మాట్లాడుతున్నామని పరిచయం చేసుకున్నారు. తన బాబు ప్రాణం బాగోలేక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించామని, అత్యవసరంగా రూ.70,000 అవసరముందని, డబ్బులు పంపిస్తే హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని పెంటయ్యను నమ్మించారు.నిందితులు చెప్పిన మాటలను నిజమని నమ్మిన పెంటయ్య డబ్బులు పంపేందుకు సిద్ధం కాగా, నిందితులు హైదరాబాద్‌కు చెందిన ఒక పెట్రోల్ బంక్ ఫోన్ నంబర్‌ను అతనికి ఇచ్చారు. ఆ నంబర్‌కు రూ.70,000 ఆన్‌లైన్‌లో పంపించాడు. డబ్బులు పంపిన అనంతరం నిందితులు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు చందుర్తి సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలను ఉపయోగించి నిందితుల అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, నిందితుల నుంచి నేరం ద్వారా సమకూరిన సొమ్ములో భాగంగా రూ.18,000 నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి నిందుతులను అరెస్ట్ చేసిన సి.ఐ రవీందర్,ఎస్.ఐ రమేష్, ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బంది అనిల్, గంగ రెడ్డి, డివిస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కండ్ల కోయలో లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**త్రివర్ణ పతాకం జాతీయ గౌరవం, ఐక్యతకు ప్రతీక**

**మాజీ కౌన్సిలర్ సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్**





మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ )మన త్రివర్ణ పతాకం జాతీయ గౌరవానికి, ఐక్యతకు, దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక అని మాజీ కౌన్సిలర్, బిజెపి నేత సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని మాజీ కౌన్సిలర్ బిజెపి నేత హంస కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

స్థానిక విద్యార్థినీ, విద్యార్థులతో పాటు బీజేపీ నాయకులు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ కండ్లకోయలోని ప్రధాన వీధుల గుండా సాగింది. విద్యార్థులు, నాయకులు 'వందేమాతరం' నినాదాలతో దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ ర్యాలీని కొనసాగించారు. అనంతరం ర్యాలీ ప్రధాన చౌరస్తా వద్ద ముగిసింది.ఈ సందర్భంగా సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవంగా స్మరించుకోవాలని అన్నారు. మన ఇంటిపై తిరంగా... మన గుండెల్లో దేశభక్తి.. మన సంకల్పం వికాసిత్ భారత్ అనే సందేశం తో ప్రతి ఇంట జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సముద్రాల కృష్ణ గౌడ్, అర్జున్ బాబు మల్లేష్, ప్రభాకర్ కే సత్యనారాయణ బాలకృష్ణ శ్రీనివాస్ రాకేష్ మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్త మిత్రబృందం 128వ సహాయ కార్యక్రమం

**ఎస్‌ఎంఏ వ్యాధితో బాధపడుతున్న రెండేళ్ల బాలుడికి రూ.1.70 లక్షల ఆర్థిక సహాయం**



గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా హిందూపురం, లేపాక్షి గ్రామానికి చెందిన రెండేళ్ల బాలుడు కేయాన్ష్ అద్విక్ స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్‌ఎంఏ) టైప్–-2 వ్యాధితో బాధపడుతున్నాడు. బాలుడి వైద్య చికిత్స, ఇంజెక్షన్ కోసం సుమారు రూ.16 కోట్లు అవసరం కావడంతో ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు సుమారు 600--700 కిలోమీటర్ల దూరం నుంచి గజ్వేల్‌కు చేరుకున్నారు.గురువారం ఉదయం 10 గంటలకు గజ్వేల్ సమీకృత కూరగాయల మార్కెట్ వద్ద నిర్వహించిన ఆపన్న హస్త మిత్రబృందం 128వ సహాయ కార్యక్రమంలో బాలుడి తల్లికి ఆర్థిక సహాయం అందజేశారు. తొలుత ఆపన్న హస్త మిత్రబృందం తరపున రూ.30 వేల సహాయం అందించగా, సంస్థ సభ్యులు తమ వంతు విరాళాలను అందించడంతో మొత్తం రూ.1 లక్ష బాలుడి తల్లికి అందజేశారు.ఈ బాలుడి పరిస్థితి గురించి మూడు, నాలుగు రోజులుగా గజ్వేల్‌లోని పలు వాట్సాప్ సమూహాల్లో ప్రచారం చేయడంతో విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందించారు.చెలిమి ఫౌండేషన్ అధ్యక్షులను ఆపన్న హస్త మిత్రబృందం కార్యక్రమానికి ఆహ్వానించగా, బాలుడి పరిస్థితిని చూసి చలించిపోయి చెలిమి ఫౌండేషన్ తరపున రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు గజ్వేల్‌కు వచ్చి రూ.20 వేల తక్షణ సహాయం అందించారు.అదేవిధంగా ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి రూ.10 వేలు, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ రూ.6,100, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ రూ.5 వేలు, 15వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు గౌడ్ రూ.5 వేలు, 16వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి రూ.5 వేలు, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మ నర్సింగరావు రూ.5 వేలు అందించారు.ఈ విధంగా గజ్వేల్‌లో నిర్వహించిన కార్యక్రమం ద్వారా బాలుడి తల్లికి మొత్తం రూ.1,70,000 ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కర్ నర్సింగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకల్ లక్ష్మీ శ్రీనివాస్, 15వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి, 20వ వార్డు కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్త మిత్రబృందం అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ఉపాధ్యక్షులు కొలిచెలిమే స్వామి, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యాంప్రసాద్తో పాటు సభ్యులు రాణి, జ్యోతి, హనుమాన్ దాస్, రాంబాబు, మహేష్, అనిల్ కుమార్, నరేష్, ప్రకాష్, మహేందర్, కనకరాజు, మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, రాకేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.బాలుడి ప్రాణాలను కాపాడేందుకు భారీ మొత్తంలో వైద్య ఖర్చు అవసరం ఉన్నందున దాతలు, సేవా సంస్థలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని ఆపన్న హస్త మిత్రబృందం విజ్ఞప్తి చేసింది.

# త్రివర్ణ శోభితమైన ఒంగోలు

**జాతీయ పతాకాలతో వెల్లువెత్తిన ప్రజలు.. 3 వేల మందితో తిరంగా ర్యాలీ**

**స్వాతంత్ర్య స్ఫూర్తితో వికసిత భారత్ దిశగా సాగుదాం**

**జిల్లా కలెక్టర్ రాజాబాబు పిలుపు**



ఒంగోలు(ప్రశ్న న్యూస్) జాతీయ పతాకాలతో ఒంగోలు నగరం త్రివర్ణ శోభను సంతరించుకుంది. విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, స్థానిక ప్రముఖులు సుమారు 3 వేల మంది గురువారం ఉదయం జాతీయ పతాకాలను చేతబూని నిర్వహించిన తిరంగా ర్యాలీతో ట్రంక్ రోడ్ సందడిగా మారింది. వివిధ యూనిఫారాల్లో పాల్గొన్న విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది 'వందేమాతరం' నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు.జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి నేతృత్వంలో ప్రకాశం భవన్ నుంచి మినీ స్టేడియం వరకు ర్యాలీ సాగింది. జాతీయ పతాకాలను చేబూని దేశభక్తిని చాటుతూ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించింది.మినీ స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర భారతదేశమన్నారు. ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దేశం ఎన్నో రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, భవిష్యత్తులో భారత్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.వికసిత భారత్, స్వర్ణాంధ్ర--2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యక్తిగతంగా ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశ భవిష్యత్తులో యువత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో డీఆర్వో పి.వి. రమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, డీఈవో రేణుక, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఐసీడీఎస్ పీడీ పద్మ సునంద, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, స్టెప్ సీఈవో రమణ, జిల్లా సచివాలయాల నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, డీటీసీ సుశీల, డీఎస్పీ శ్రీనివాసరావు, ఏపీఎస్‌ఆర్టీసీ సూపర్వైజర్ ఫణికుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, డీఎస్‌డీవో రాజరాజేశ్వరి, యువజన వ్యవహారాల అధికారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం

## స్కాలర్షిప్ లు బిక్ష కాదు మా విద్యార్థుల హక్కు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10,814 కోట్ల రూపాయలు పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని సకాలంలో విడుదల చేయకపోవడం ద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని సర్టిఫికెట్స్ కోసం ప్రైవేట్ కళాశాలలో చుట్టూ తిరుగుతూ డబ్బులు చెల్లించుకోలేక చదువును మధ్యలోను ఆపివేసే ప్రమాదం ఉందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిద్యాశాఖ మంత్రిగా ఉంటూ విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడకపోవడం సిగ్గుచేటని అన్నారు. అనేక హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం విద్యార్థులను విస్మరించడం సరికాదని హెచ్చరించారు. వెంటనే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే జిల్లాలో మంత్రులను, ఎమ్మెల్యేలను తిరగనివ్వమని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సరిపడా తరగతి గదులు కేటాయించాలని వెంటనే స్ట్రాంగ్ రూములను ఎలక్షన్ కమిషన్ ఖాళీ చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, అదేవిధంగా జిల్లాలో బీసీ మహిళ కళాశాల హాస్టల్ భవనాన్ని ఏర్పాటు చేయాలని, ఎస్టి కళాశాల బాలుర హాస్టల్ ఏర్పాటు చేయాలని అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, ఎంఈఓ పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ, జిల్లా నాయకులు సాయిరాం, రషీద్, విజయ్, బాలాజీ, ఆదిత్య, రేహాన్, మానస, అఖిల, ప్రియాంక, ప్రవళిక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనుల పరిశీలన

**కరీంనగర్** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్లో హరితహారం పథకం కింద మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో ఫెన్సింగ్ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ వాసాల రమేష్, 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, కార్పొరేటర్ బండ రమణారెడ్డి పాల్గొన్నారు.అనంతరం కొత్తపల్లి రైల్వే స్టేషన్ను మేయర్, కార్పొరేటర్లు సందర్శించి స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి, సిగ్నలింగ్ వ్యవస్థకు సంబంధించిన పనులను పరిశీలించారు. సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపరుస్తూ, స్టేషన్లో మరమ్మతులు చేపట్టి త్వరలో స్టేషన్ను అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరంపై చర్చించారు.పుష్పుల్ రైలు హాల్టింగ్ ను పునరుద్ధరించాలిగతంలో కొత్తపల్లి రైల్వే స్టేషన్లో పుష్పుల్ ప్యాసింజర్ రైలుకు హాల్టింగ్ సౌకర్యం ఉండేదని, సిగ్నలింగ్ వ్యవస్థీకరణతో పాటు స్టేషన్ మరమ్మతుల కారణంగా ప్రస్తుతం హాల్టింగ్ లేకుండా పోయిందని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం స్టేషన్లో సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు మరమ్మతులు పూర్తిచేసి స్టేషన్ను.పునరుద్ధరిస్తున్నందున, ఇకనైనా పుష్పుల్ ప్యాసింజర్ రైలుకు కొత్తపల్లి స్టేషన్లో హాల్టింగ్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.అదేవిధంగా రైల్వే స్టేషన్కు ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి కొత్తపల్లి స్టేషన్ మార్గానికి అడ్డుగా ఉంటున్నాయని గుర్తించారు. ఈ చెట్ల వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత అధికారులకు, స్టేషన్ మాస్టర్కు సూచించారు.కొత్తపల్లి రైల్వే స్టేషన్కు హాల్టింగ్ సౌకర్యాలు పెంచడం ద్వారా స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ విషయంలో రైల్వే ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో స్వర్గం నరసయ్య, ముత్తునూరి హరీష్, చిట్యాల శ్రీనివాస్, కేంచ శేఖర్, మెరుగు మల్లేశం, కోటగిరి శ్రీనివాస్, వీరేశం, శ్రీకాంత్ పరం, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని

# శ్రీరామ హృదయ కలిశా పూజ

**రామడుగు** ఏరామడుగు మండలంలోని షానగర్ పందికుంటపల్లి కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ హృదయ కలిశ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి 70 తిరునక్షత్ర మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని నిర్వహించే ఈ కార్యక్రమం గ్రామంలో వీధిలో వైభవంగా ఊరేగించి అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి పూలు పళ్ళు గ్రామంలోని శ్రీరామ నామంతో కలశానికి బియ్యం సమర్పించడం జరిగింది.బియ్యం ప్రసాదాలు గ్రామంలోని అందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో షానగర్ గ్రామం సర్పంచ్ గునుకొండ శైలజ పందికుంటపల్లి సర్పంచ్ దయ్యాల లత కిష్టాపూర్ సర్పంచ్ వేల్పుల మధు శ్రీరామ కలిశా రామడుగు మండల బాధ్యులు వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగ్ గునుకొండ అశోక్ కుమార్ దయ్యాల లత మాజీ ఎంపిటిసి లు సైండ్ల సువర్ణ కటకం రాజిరెడ్డి దయ్యాల వీరమల్లు చిరుత అంజయ్య సైండ్ల తిరుపతి పర్లపెల్లి సురేష్ కొత్త అనిల్ పెంటి శంకర్ జంగిలి రాజిరెడ్డి బిర్లా వినోద్ పురం శెట్టి లక్ష్మణ్ నిట్టి కనకయ్య బైరి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ జిల్లాచిన్నముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గోదాములు, 13 అగ్రి ఔట్లెట్లు, మినరల్ వాటర్ ప్లాంట్, కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రారంభం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యేరైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాములు ఎంతో ఉపయోగకరమని వెల్లడివ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించేందుకు కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ దోహదపడుతుందని ప్రజలకు ఉపయోగపడేలా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయమన్న ఎమ్మెల్యే చిన్నముద్దునూరు గ్రామ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని హామీ రైతు సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతమే లక్ష్యమని స్పష్టంకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, ఖంఅూ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రుక్సాన ఖదీర్, ఖంఅూ ఉపాధ్యక్షుడు యాదయ్య తదితరులు పాల్గొన్నారు మండల నాయకులు, సర్పంచ్, ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు హాజరయ్యారు

# రామడుగు మండల కేంద్రంలో హార్ ఘర్ తిరంగా యాత్ర

**రామడుగు** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రామడుగు మండల కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా కుల మత బేధం లేకుండా జాతీయ భావాన్ని దేశ భక్తి ని పెంపొందించుకోవలని అన్నారు. ప్రతి ఒక్కరికి దేశం పట్ల సమాజం పట్ల గౌరవంగా ఉండలని వారు సూచించారు.ప్రతి ఇంటి మీద జాతీయ జెండాలను కట్టుకోవాలాని సూచించారు.దేశ భక్తి ని పెంచడమే హార్ ఘర్ తిరంగా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్ గుంట అశోక్ మండల ఉపాధ్యక్షుడు మాదం శివ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బద్ధం లక్ష్మారెడ్డి యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల రాజు(ఓబీసీ)మోర్చా మండల అధ్యక్షుడు జంగిలి కరుణాకర్ సీనియర్ నాయకులు దయ్యాల వీరమల్లు తడగొండ అశోక్ గోపు అనంత రెడ్డి యువ మోర్చా నాయకులు బండారి శ్రీనివాస్ ఎడవెల్లి లక్ష్మణ్ బీర్ల వినోద్ శ్రీకాంత్ మండల కార్యవర్గ సభ్యులు వేముల రమేష్ పురంశెట్టి మల్లేశం వంచ మనోజ్ బూత్ అధ్యక్షులు కదారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లో పబ్లిక్ అనౌన్స్మెంట్

# వెంటనే ఏర్పాటు చేయాలి

**- సికింద్రాబాద్ సంచాలన్ భవనంలో సీనియర్ అధికారికి**

**- వినతిపత్రం అందజేత. రైల్వే మెంబెర్ అనుమాస శ్రీనివాస్.**

**గోదావరిఖని** సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్లకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం, స్టేషన్ల ముందు భాగంలో ఉండే సర్క్యులేటింగ్ ఏరియాలో పబ్లిక్ (ఖం) అనౌన్స్మెంట్ సిస్టమ్ను వెంటనే ఏర్పాటు చేయాలని డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (ఆఖీజఅఅ ) మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ కోరారు.ఈ మేరకు సికింద్రాబాద్ సంచాలన్ భవన్లోని సీనియర్ ఆూఇ కార్యాలయంలో అధికారి గంగుల సుమన్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం రైల్వే స్టేషన్ల లోపల ప్లాట్ఫారమ్లపై మాత్రమే సిస్టమ్ అనౌన్స్మెంట్లు వినిపిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల స్టేషన్ బయట సర్క్యులేటింగ్ ఏరియాలో వేచి ఉండే ప్రయాణికులకు రైళ్ల రాకపోకల సమయాలు, ప్లాట్ఫారమ్ వివరాలు సరిగ్గా తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యను నివారించేందుకు స్టేషన్ ఆవరణ బయట కూడా స్పీకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ వినతిపై సీనియర్ ఆూఇ సానుకూలంగా స్పందించి. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, డివిజన్ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్ల సర్క్యులేటింగ్ ఏరియాల్లో పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యం కోసం వెంటనే స్పందించిన రైల్వే అధికారులకు అనుమాస శ్రీనివాస్ జీన్స్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ డిపోను సందర్శించిన టీజీఎస్ఆర్టీసీ ఈడీ సోలమన్, ఆర్ఎం రాజు

**- ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లకు ఘన సన్మానం**

**- 'ప్రగతి చక్రం'పై ప్రత్యేక దిశానిర్దేశం - డిపో ఆవరణలో మొక్కలు నాటిన అధికారులు**



**గోదావరిఖని** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) శ్రీ సోలమన్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) రాజు బుధవారం సాయంత్రం గోదావరిఖని ఆర్టీసీ డిపోను సందర్శించారు. డిపో మేనేజర్ శ్రీమతి కవిత పుష్పగుచ్ఛం అందజేసి అధికారులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డిపోలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లను అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి, నగదు పురస్కారాలను అందజేశారు. సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను అధికారులు అభినందించారు.అనంతరం డిపో అధికారులు, సూపర్వైజర్లు, మెకానిక్లు, డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులతో సమావేశం నిర్వహించి 'ప్రగతి చక్రం' ద్వారా సంస్థను మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. డిపోలో బస్సుల వినియోగం, ఆదాయ వృద్ధి, ఖర్చుల నియంత్రణ, ప్రయాణికులకు మెరుగైన సేవలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.ప్రగతి చక్రంలో భాగంగా ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రైవర్లు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రమాద రహిత ప్రయాణానికి కృషి చేయాలని అధికారులు సూచించారు. బస్సులు మార్గమధ్యలో యాంత్రిక లోపాల కారణంగా నిలిచిపోకుండా ముందస్తు తనిఖీలు, తగిన నిర్వహణ చర్యలు చేపట్టాలని మెకానికల్ సిబ్బందికి సూచించారు.అలాగే ఆదాయాన్ని పెంచుతూ అనవసర ఖర్చులను నియంత్రించుకోవాలని, ప్రతి బస్సు మెరుగైన ఆక్యుపెన్సీతో నడిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా, సౌమ్యంగా వ్యవహరించి ఆర్టీసీపై నమ్మకాన్ని మరింత పెంచాలని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.'ప్రగతి చక్రం' లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ గోదావరిఖని డిపోను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని ఈడీ సోలమన్, ఆర్ఎం రాజు సూచించారు.ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కవితతో పాటు అధికారులు, సూపర్వైజర్లు, మెకానిక్లు, డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు, ఇతర డిపో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తలకు దెబ్బ.. ప్రాణం మీదకు తెచ్చింది!


**- 14 ఏళ్ల బాలుడికి అత్యవసర శస్త్రచికిత్స**

**- మృత్యువు అంచుల నుంచి బాలుడిని కాపాడిన యశోదా వైద్యులు**




**సూర్యాపేట** (రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైనప్పుడు బయటకు గాయం కనిపించకపోయినా నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పుర్రె లోపల రక్తస్రావం జరిగి మెదడుపై ఒత్తిడి పెరిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని తెలిపారు.సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన 14 ఏళ్ల మల్లెబోయిన తేజ దురాజ్పల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. మూర్ఛ రావడంతో మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షల్లో పుర్రె లోపల భారీగా రక్తం పేరుకుపోయి మెదడుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. మెదడు సహజ స్థానంలో నుంచి పక్కకు జరిగినట్లు నిర్ధారించారు. పక్కటెముక విరగడంతో ఊపిరితిత్తి చుట్టూ గాలి చేరినట్లు గుర్తించారు.డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్యబృందం అత్యవసరంగా క్రానియోటమీ చేసి మెదడుపై ఒత్తిడి కలిగిస్తున్న రక్తాన్ని తొలగించింది. దెబ్బతిన్న పుర్రె ఎముకను టైటానియం ప్లేట్లు, స్క్రూలతో పునర్నిర్మించారు. ఊపిరితిత్తి సమస్యకు చికిత్సతో పాటు శ్వాసమార్గ నిర్వహణ కోసం ట్రాకియోస్టమీ చేశారు. న్యూరోసర్జరీ, క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు.ప్రతి నిమిషం కీలకంప్రమాదం తర్వాత స్పృహ కోల్పోవడం, మూర్ఛ, అసాధారణ మగత, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని డా. శ్రీనివాస్ బొట్ల సూచించారు. సకాలంలో పరీక్షలు, అత్యవసర న్యూరోసర్జరీ అందితే శాశ్వత మెదడు నష్టాన్ని నివారించవచ్చని యశోదా మలక్పేట్ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ బొట్ల (న్యూరోసర్జన్), వాసుకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రకాష్ పాల్గొన్నారు.

# గోశాలకు రూ.40 వేల చెక్కు అందజేత



**కరీంనగర్** గిరిజా గోశాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మృత్యుంజయ మహాదేవాలయం గోశాల నిర్వహణకు పశుసంవర్ధక శాఖ తరఫున రూ.40 వేల పశుగ్రాసం చెక్కును అందజేశారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నల్ల లింగారెడ్డి ఈ చెక్కును గోశాల నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు మాట్లాడుతూ మూగజీవాల సంరక్షణకు ఆర్థిక సహాయం అందించిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. నోరులేని జీవాలకు ఆహారం, నీరు, వైద్యం, ఆశ్రయం కల్పించడం గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. గోవులను, మూగజీవాలను సేవించడం భగవంతుని సృష్టిని సేవించడమే అని వారు అన్నారు. గోశాల నిర్వహణకు దాతలు, ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గోశాల కార్యదర్శి చల్ల మోహన్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు, గూడ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ నార్త్ జోన్ తిరంగా ర్యాలీ




**కరీంనగర్** హర్ ఘర్ తిరంగా అభియాన్లో భాగంగా బీజేపీ నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో కరీంనగర్లో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ కాలేజ్ నుంచి కోర్టు చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు జాతీయ జెండా పట్టుకుని పాల్గొన్నారు. విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారత్ మాతా కీ జై వందేమాతరం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాంపూర్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**కరీంనగర్** నగరపాలక సంస్థ 23వ డివిజన్ సీతారాంపూర్లో సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ తెలిపారు. అనంతరం 17, 18వ డివిజన్లలో అమృత్ 2.0 నిధులతో చేపట్టనున్న బ్లాక్ ప్లాంటేషన్ ఫెన్సింగ్ పనులను ప్రారంభించారు. నగరంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు మొక్కల సంరక్షణకు ఫెన్సింగ్ దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, వేముల కవిత చంద్రశేఖర్, వాసాల రమేష్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 3 ఓసీ1 వద్ద ఘనంగా

# డా. బి.జనక్ ప్రసాద్ 73వ జన్మదిన వేడుకలు

**- ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్**



**కమాన్ పూర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి.జనక్ ప్రసాద్ 73వ జన్మదిన వేడుకలను సింగరేణి ఆర్జీత్రీ ఏరియా ఓసీ-1 గని ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం "లాంగ్ లివ్ జనక్ ప్రసాద్" అంటూ కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ గారు మాట్లాడుతూ... జనక్ ప్రసాద్ సింగరేణిలో క్లర్క్గా 35 సంవత్సరాలకు పైగా పనిచేస్తూనే కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. సింగరేణి శాశ్వత ఉద్యోగుల కోసమే కాకుండా కాంట్రాక్టు, ప్రైవేటు ఉద్యోగుల హక్కుల కోసం కూడా పోరాడుతున్నారని కొనియాడారు. గతంలో హైదరాబాద్ ప్రాంత పరిశ్రమల కార్మికులకు, 50 ఏళ్లకు పైగా సింగరేణి ఉద్యోగులకు వారు అందించిన సేవలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వం వారిని కనీస వేతన సలహా మండలి చైర్మన్గా నియమించడం వారి అనుభవానికి, కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. నిరంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న జనక్ ప్రసాద్ ఆయురారోగ్యాలతో ఉండి, ఇదే విధంగా కార్మికులకు సేవ చేయాలని దేవుణ్ణి ప్రార్థించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గని ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, నాయకులు మోతుకూరి సాంబయ్య, మామిడి సాంబయ్య, అడపాల రామకృష్ణ, బోడకుంట రాజయ్య, గుండేటి నాగరాజు, సారయ్య, సాదుల శంకర్, బ్లాస్టింగ్ సెక్షన్ ఉద్యోగులు, మహిళ ఉద్యోగులు పి.అరుణ, వి.రజిత, కే.అనిత, కే.మమత, ప్రైవేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంగారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో సభ విజయవంతం చెయ్యాలి

**నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15వ తేదీ నాడు సంగారెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా వారి సభను విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక కార్యకర్తకు ఉంటుందని నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల నుండి అర్హులైన నిరుపేదలకు ఏ ఒక్క రేషన్ కార్డులు ఇచ్చే గడిగే లేదు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిర ఇండ్లు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్, ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరవేయడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం కావున ఈనెల 15వ తేదీనాడు సంగారెడ్డి జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ప్రతి జిల్లా నుండి మండలాల నుండి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కదం తొక్కి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి తెలిపారు.

# రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )నర్సాపూర్ మండలం పరిధిలోని రెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో GPDP (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక) 2026-27 ఫైనల్ గ్రామ సభను సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ గుడ్డి పద్మావతి అశోక్ గౌడ్ అధ్యక్షత వహించారు ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి శ్రీ బుద్దా వెంకటేష్ , ఉప సర్పంచ్ నక్క ఇందిర , వార్డు సభ్యులు శ్రీమతి భూదేవి , శ్రీ నాగ శ్రీ మహేష్ గౌడ్ , అంగన్వాడీ టీచర్ హేమలత , ఆశ కార్యకర్త జ్యోతి ,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణ, ఎంపీపీస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సుందర్ , ఏఎన్ఎం విజయ , గ్రామ ప్రజలు, యువజన సంఘసభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సభలో GPDP 2026-27 ప్రణాళికలో భాగంగా గ్రామ అవసరాలకు అనుగుణంగా రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించారు. అలాగే విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధి, పాఠశాలల అవసరాలు, ఆరోగ్యసేవలబలోపేతం, సంక్షేమ పథకాలలబ్ధిదారుల ఎంపిక, గ్రామపరిశుభ్రత, చెత్తసేకరణ, గ్రామాభివృద్ధిలో యువతభాగస్వామ్యంపై విస్తృతంగా చర్చించారు. సభ ముగింపులో సర్పంచ్ గుడ్డి పద్మావతి అశోక్ గౌడ్ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో డ్రగ్స్ పై అవగాహన

**డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్తుకు బాటగా**

**ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, కళాకారుడు రాజేష్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ సంస్కృతిక సారధి కల్చరల్ టీం ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం, ఏలినో, మానవ సంబంధాల, గంజాయి డ్రగ్స్, పరిసరాల పరిశుభ్రత రోడ్డు భద్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించవలసిన అంశాల గురించి కళా ప్రదర్శన నిర్వహించిన కళ బృందం సభ్యులు కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఆధ్వర్యంలో అవగాహన కల్పించిన కళా బృందం టీం సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగాఉండాలనిసూచించారు.గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దనిసూచించారు.మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, యువత డ్రగ్స్‌కు దూరంగాఉండాలని సూచించారు. మరియు ముఖ్యంగా మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థినుల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులనుసంప్రదించాలని సూచించిన కళ బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా కళాకారులు టీం లీడర్ కలంజలి రాజేష్, ముదిగొండ నర్సింలు, విరపత్తిని వెంకటేష్, యం భార్గవి, సడిమెల రాజమణి, నీరటి రవీందర్, ఎరుపుల నరసయ్య, ఎల్లయ్య, కొల్చారం మండలం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్ పంపిన చేసిన

## ఉప సర్పంచ్ ఆరే రవీందర్




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో ఉప సర్పంచ్ ఆరే రవీందర్ గత సంవత్సరం విద్యార్థులందరికీ జనవరి 26 నాడు ఆటలు పోటీలో గెలుపొందిన ప్రతి విద్యార్థికి ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది.. ఈ సంవత్సరం ఆగస్టు 15 దృష్టిలో పెట్టుకొని సుమారు 20,000 రూపాయలు గల స్పోర్ట్స్ డ్రెస్ ను ఉచితంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు,గణేష్ ,ప్రమీల. వార్డు సభ్యులు గంగయ్య సుధాకర్ ,మమత శ్రీనివాస్ గ్రామ పెద్దలు అంబాజీరావు ,లింగప్ప, మల్లప్ప, సిద్ధప్ప , సిద్దు, మల్లయ్య, టేక్మాల్ మల్లప్ప, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పటాన్‌చెరు జర్నలిస్టుల ఐక్యతకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు

**-త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిద్దాం: విరహత్ అలీ**

**- విరాహత్ ఆలిని మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్చెరు నూతన కార్యవర్గం**



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) టీయూడబ్ల్యూజే-ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీని గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన, పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సమావేశం కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ప్రశంసించారు. సంఘం పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యవర్గం పనిచేసిందని కొనియాడారు.

టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంఘానికి 75 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణకు మారుపేరైన ఈ సంఘంలో ప్రతి జర్నలిస్టు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పదవి అనేది అధికారం కాదని, అది ఒక బాధ్యత మాత్రమేనని అన్నారు. అహంకారానికి దూరంగా ఉండి సేవాభావంతో పనిచేసినప్పుడే పదవికి గౌరవం లభిస్తుందని తెలిపారు.

త్వరలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని పటాన్‌చెరులో భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందుకు స్థానిక కార్యవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రాంతం ప్రత్యేక అనుభూతి కలిగి ఉందని, ఆ ప్రాముఖ్యతను మరింత పెంచేలా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు.యూనియన్ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి ఒక్కరిని నాయకత్వం గుర్తిస్తుందని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని విరహత్ అలీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న బసవేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జాయింట్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, చిన్న, మధ్య తరహా పేపర్ల సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ ఈశ్వర్ చౌహాన్,పటాన్చెరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు శివకుమార్, శ్రీనివాస్,కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,ఈసీ మెంబర్లు శేఖర్, సిద్దు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర, జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- అటవీశాఖ అధికారుల డిమాండ్**

**- విద్యుత్ ఉచ్చుకు బలైన బీట్ ఆఫీసర్...**

**అధికారుల బైక్ ర్యాలీ.**

**- వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- అటవీ సిబ్బంది ఆవేదన.**

**- అడవుల్లో ఉచ్చులు పెట్టొద్దు**

**: చేతులెత్తి వేడుకుంటున్నాము.**



ఏటూరునాగారం(ప్రశ్న న్యూస్)అడవిని, వన్యప్రాణులను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నిందితులైన వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏటూరునాగారం డివిజన్ అటవీశాఖ అధికారులు డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించి, అమరవీరుడికి నివాళులు అర్పించారు.

**నివాళుల అనంతరం బైక్ ర్యాలీ.**

ముందుగా ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్, నార్త్ ఎఫ్ఆర్ఓ అశోక్, తాడ్వాయి ఎఫ్ఆర్ఓ రమేష్‌ల ఆధ్వర్యంలో ఎఫ్‌డీఓ రమేష్ అమరుడు నవీన్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అటవీశాఖ కార్యాలయం నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ ర్యాలీలో ఏటూరునాగారం దక్షిణం, ఏటూరునాగారం ఉత్తరం, తాడ్వాయి, మంగపేట, వెంకటాపురం, వాజేడు, దూలపురం రేంజ్‌లకు చెందిన డిప్యూటీ ఎఫ్ఆర్ఓలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏటూరునాగారం, వెంకటాపురం డివిజన్ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్, మంగపేట ఇన్‌చార్జ్ లాయక్ హుస్సేన్, అసోసియేషన్ సభ్యులు నారాయణ, శేషు తదితరులు హాజరయ్యారు.

**ఘటన వివరాలు ఇలా.**

బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన సభలో ఎఫ్ఆర్ఓలు మాట్లాడుతూ, బూర్గంపాడు మండలం నకిరిపేట సమీపంలోని అడవిలో జంతువులను వేటాడేందుకు వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చులో చెరువు సింగారం వెస్ట్ బీట్‌కు చెందిన నవీన్ చిక్కుకుని మరణించారని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అధికారి ఇలా ప్రాణాలు కోల్పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

**మా ప్రాణాలతో ఆటలు ఆడొద్దు.**

ఉద్యోగం చేసుకుని కుటుంబాన్ని పోషించుకోవాల్సిన నవీన్ కుటుంబం ఇప్పుడు దిక్కులేని స్థితిలో ఉందని, భార్య, పిల్లలు ఆగమయ్యారని అధికారులు కన్నీరు పెట్టుకున్నారు.

సమాజంలోని ప్రజలకు, యువకులకు, వేటగాళ్లకు మా విన్నపం ఒక్కటే. మీ అవసరాల కోసం మా ప్రాణాలతో ఆటలు ఆడొద్దు. అడవులను కాపాడే మమ్మల్ని వన్యప్రాణుల పేరుతో కరెంటు ఉచ్చులు పెట్టి బలి తీసుకోవద్దు. చేతులెత్తి వేడుకుంటున్నాం... దయచేసి అడవుల్లో ఉచ్చులు పెట్టొద్దు" అని వారు కోరారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి.**

నవీన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అటవీ సిబ్బంది భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అడవుల్లో నిఘా పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# శాస్త్రవేత్త ఎం.పి. పరమేశ్వరన్ అమరత్వానికి జేవీవీ ఘన నివాళి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) ప్రముఖ అణు శాస్త్రవేత్త, కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ (కే ఎస్ ఎస్ పి ) మార్గదర్శి, ప్రజా సైన్స్ ఉద్యమ పితామహుడు డాక్టర్ ఎం.పి. పరమేశ్వరన్ మరణం తీరని లోటని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ నాయకుడు వి.వి. ప్రసాదరావు సంతాపం వ్యక్తం చేశారు. తన 92వ యేట తుదిశ్వాస విడిచిన డాక్టర్ పరమేశ్వరన్ చూపిన వైజ్ఞానిక మార్గానికి జేవీవీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి.వి. ప్రసాదరావు మాట్లాడుతూ, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, వైజ్ఞానిక స్పృహను వ్యాప్తి చేయడంలో పరమేశ్వరన్ చేసిన కృషి అత్యంత అమూల్యమైనదని కొనియాడారు. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'జన విజ్ఞాన వేదిక' ఆవిర్భవించడానికి ఆయన ఆలోచనలు, కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ (కె ఎస్ ఎస్ పి ) చేపట్టిన ప్రజా ఉద్యమాలే ప్రధాన స్ఫూర్తిగా నిలిచాయని గుర్తుచేశారు. శాస్త్రవేత్త అంటే కేవలం ప్రయోగశాలల నాలుగు గోడలకే పరిమితం కాకూడదని, ప్రజల సమస్యలను వారి భాషలోనే సైన్స్ ద్వారా పరిష్కరించాలన్న పరమేశ్వరన్ ఆదర్శం భావి తరాలకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా సైన్స్ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

1935 జనవరి 18న జన్మించిన డాక్టర్ పరమేశ్వరన్, 1957 నుండి 1975 వరకు ప్రతిష్టాత్మక భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్)లో అణు శాస్త్రవేత్తగా సేవలు అందించారు. శాస్త్ర విజ్ఞాన ప్రయోజనాలు సామాన్య రైతులకు, కూలీలకు చేరాలనే ఉన్నత లక్ష్యంతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి, పూర్తి సమయం ప్రజా శాస్త్ర ఉద్యమకారుడిగా మారారని వివరిస్తూ ఆయన జీవిత ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన పరమేశ్వరన్, 1987లో 'భారత్ జన విజ్ఞాన జాతా ' , 'భారత్ జ్ఞాన విజ్ఞాన సమితి' ద్వారా దేశవ్యాప్తంగా అక్షరాస్యత, వైజ్ఞానిక ఉద్యమాలకు బలమైన పునాది వేశారని తెలిపారు. ముఖ్యంగా కేరళలోని ఎర్నాకుళం జిల్లా 1990లో భారతదేశంలోనే పూర్తి అక్షరాస్యత సాధించిన తొలి జిల్లాగా చారిత్రాత్మక విజయం నమోదు చేయడం వెనుక కె ఎస్ ఎస్ పి నాయకుడిగా ఆయన పాత్ర అనితరసాధ్యమైనదని కొనియాడారు. డాక్టర్ ఎం.పి. పరమేశ్వరన్ చూపిన బాటలో నడుస్తూ సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను పారద్రోలి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు జేవీవీ ఎల్లప్పుడూ నిబద్ధతతో కృషి చేస్తుందని ప్రసాదరావు పునరుద్ఘాటించారు.

# 15, 16, 17వ వార్డుల్లో స్వైర విహారం చేస్తున్న పందులు

**పందుల బెడదతో ప్రజల్లో ఆందోళన**

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**తక్షణ చర్యలు చేపట్టాలని పురపాలక అధికారులకు ప్రజల విజ్ఞప్తి**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16, 17వ వార్డుల్లో పందుల బెడద తీవ్రంగా మారింది. వార్డుల్లోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు దట్టంగా పెరగడంతో పందులు వాటిని తమ ఆవాసాలుగా మార్చుకున్నాయి. అక్కడి నుంచి గుంపులు గుంపులుగా బయటకు వచ్చి నివాస ప్రాంతాలు, ఇళ్ల పరిసరాల్లో విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో పారిశుధ్య సమస్య మరింత తీవ్రమవుతోంది. పందుల సంచారం, అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలతో పాటు ఇతర అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ఈ పరిస్థితి తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్, పాలకవర్గ సభ్యులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి, స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే జనావాసాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను పట్టుకుని నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని కోరుతున్నారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని 15, 16, 17వ వార్డుల నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేదరికం ముసుగులో మాఫియాగా మారిన భిక్షాటన

- భిక్షాటన ముసుగులో నేరపూరిత, అసాంఘిక కార్యకలాపాలు
- భిక్షాటన నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.
- యాచకులకు నేరుగా డబ్బు ఇవ్వడం వల్ల ఈ మాఫియాను కట్టడి చేయలేము
- హైదరాబాద్ మహనగరంలో సంవత్సరంలో భిక్షాటన టర్నోవర్ సరాసరి 24 కోట్లు
- ఎక్కువ డబ్బు సంపాదించడానికి పిల్లలకు వృద్ధులకు అంగవైకల్యం కల్గిస్తున్నారు.
- ప్రభుత్వం వెంటనే స్పందించి భిక్షాటన మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దయనీయ పరిస్థితుల్లో కొందరు ఆకలి బాధను తీర్చుకోవడానికి భిక్షాటన చేస్తుండగా మరికొందరు భిక్షాటనను తమ వృత్తిగా ఎంచుకోవడం గమనార్హం. భిక్షాటన ఒక పెద్ద వ్యవస్థీకృత మాఫియాగా మారి చిన్న పిల్లలను, అనాథలను, వికలాంగులను బలవంతంగా ఈ వృత్తిలోకి నెట్టి భారీగా డబ్బు సంపాదిస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రైల్వే స్టేషన్లు, దేవాలయాల వద్ద జాలి పుట్టించేలా వ్యవహరిస్తు దోపిడీకి పాల్పడుతున్నారు. కొందరు దళారులు నిరుపేద కుటుంబాలను టార్గెట్ చేసి వారి పిల్లలను అద్దెకు తీసుకోవడం, కిడ్నాప్ చేసి వారితో భిక్షాటన చేయిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే పసిపిల్లలు ఏడవకుండా ఉండటానికి, రోజంతా నిద్రపోయేలా ప్రమాదకర మత్తు పదార్థాలను ఇస్తుండడం ఆందోళన కలిగించే విషయం. రోజంతా నానా కష్టాలు పడుతు భిక్షాటన చేసి సేకరించిన డబ్బును మొత్తం వారి నుండి మాఫియా నాయకులు దోచుకుంటు రోజువారీగా కూలీగా యాచకులకు అతి స్వల్ప మొత్తాన్ని మాత్రమే ఇస్తున్నట్లు సమాచారం. భిక్షాటన (యాచకవృత్తి) వెనుక అనేక సామాజిక సమస్యలతో పాటు పెద్ద ఎత్తున నేరపూరిత, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ విక్రయాల వంటి కార్యకలాపాలు దాగి ఉన్నాయి. పేదరికం ముసుగులో సాగుతున్న ఈ అక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా నగరాల్లో వ్యవస్థీకృత గ్యాంగ్‌లు యాచకులను నియంత్రిస్తు యాచకులకు నగరంలోని ప్రధాన కూడళ్లు, జనసాంద్రత ఉండే ప్రాంతాలను కేటాయించి, వారితో భిక్షాటన చేయిస్తు వచ్చే డబ్బును వారి నుండి వసూలు చేసుకుంటుండడం గమనార్హం. ఇక చిన్న పిల్లలను, పసిబిడ్డలను దొంగిలించి యాచనకు వాడుకుంటున్నట్లు సమాచారం. అయితే భిక్షాటన కోసం పిల్లలను అద్దెకు ఇచ్చే ముఠాలు కూడా ఉండడం విస్మయం కలిగించే విషయం. డబ్బులు ఎక్కువ వస్తాయనే నేరపూరిత కుట్రలో భాగంగా క్రూరమైన ఆలోచనతో పిల్లలు, వృద్ధులకు బలవంతంగా చేతులు, కాళ్లు విరగ్గొట్టడం లేదా కళ్ళు పోగొట్టడంమే కాక పసిపిల్లలు అస్తమానం నిద్రపోయేలా ఉండేందుకు నల్లమందు, మద్యం, ఇతర మత్తు పదార్థాలను వాడుతుండడం ఆందోళన కలిగించే అంశం.

### చట్టపరమైన నిబంధనలు

భిక్షాటనను నివారించే చర్యల్లో భాగంగా దేశంలోని అనేక రాష్ట్రాలు బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్, 1959 అనే చట్టాన్ని అమలు చేస్తున్నాయి. దీని ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో యాచించడం, పిల్లలను భిక్షాటనకు ఉపయోగించడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. దీనికి భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడుతుంది. భారతీయ న్యాయ సంహిత ప్రకారం కిడ్నాప్, మానవ అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటనపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు.

### భిక్షాటన నివారణ

భిక్షాటన నియంత్రణ కోసం ప్రభుత్వం ఎన్ని కఠిన చర్యలు తెచ్చినను ప్రజల్లో మార్పురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేరుగా యాచకులకు డబ్బులు ఇవ్వడం ద్వారా ఈ మాఫియాను మరింత ప్రోత్సహించినట్లవుతుంది. ఆకలిని తీర్చుకోవడానికి భిక్షాటన చేసే వారికి డబ్బుకు బదులు ఆహారం అందించడం ద్వారా ఈ మాఫియాను కట్టడి చేయవచ్చు. అలాగే ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు స్పందించి, యాచకులకు వసతి, ఉపాధి శిక్షణ కల్పించి వారి జీవితాలను మార్చాల్సిన అవసరం ఉంది.

### భిక్షాటన - ఆర్థికాంశాలు

భిక్షాటన ద్వారా వచ్చే ఆదాయం భారీగా ఉంటున్నట్లు సమాచారం. ఒక హైదరాబాద్ మహనగరంలోనే అనధికారికరిక లెక్కల ప్రకారం భిక్షాటన ద్వార సంవత్సరంలో సుమారు రూ. 24 కోట్ల టర్నోవర్ గా అంచనా వేయబడింది. అయితే కొద్దిమంది యాచకులు మాత్రమే ఆకలి తీర్చుకోవడం కోసం అడుక్కుంటుండగా, మరికొందరు దీనిని ఒక వృత్తిలా మలుచుకుంటున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి భిక్షాటనను నిరోధించడానికి అరికట్టడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా యాచకవృత్తికి దారితీసే కారణాల్లో ప్రధానంగా తీవ్రమైన పేదరికం, కనీస అవసరాలు అందకపోవడం. ఉపాధి అవకాశాలు లేకపోవడం, నిరుద్యోగం. కుటుంబాల అస్తవ్యస్తత, అనాథలుగా మారడం. వంశపారంపర్యంగా వస్తున్న కొన్ని దురాచారాలపై దృష్టి సారించి భిక్షాటన నిరోధక చట్టాల ద్వారా బలవంతపు యాచకత్వాన్ని అరికట్టి, ఆశ్రయం లేని వారికి ఉపాధి శిక్షణనిచ్చి ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు యాచకులకు ఆశ్రయం, ఆహారం, వైద్యం అందించే కేంద్రాలను ఏర్పాటు చేసి వారిని సమాజంలో సాధారణ జీవనం గడిపేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వెంటనే ఈ దిశగా చర్యలు చేపట్టాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# విదేశాంగ విధానమంటే ఆలింగనాలు కాదు

## - మోదీపై రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రపంచ దేశాల అధినేతలను ఆలింగనం చేసుకోవడం, వ్యక్తిగత స్నేహాలను ప్రదర్శించడం విదేశాంగ విధానం అనిపించుకోదని, దేశ ప్రయోజనాలను కాపాడటమే అసలైన దౌత్యమని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'రచనాత్మక్ కాంగ్రెస్' జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశాంగ విధానమంటే విదేశీ నేతలను కౌగిలించుకోవడమన్న ఆలోచన మోదీకి ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తన వాదనను వివరించేందుకు వేదికపై ఉన్న రచనాత్మక్ కాంగ్రెస్ చీఫ్ సందీప్ దీక్షిత్‌ను ఆయన ఆలింగనం చేసుకున్నారు. తన నాయనమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కలిసి బాల్యంలో అమెరికా వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, దేశాధినేతల అధికారిక పర్యటనలు వ్యక్తిగత పర్యటనలు వంటివి కావని ఆయన పేర్కొన్నారు. ఇరాన్, అమెరికా, రష్యాలతో భారత్‌కు సుహృద్భావ సంబంధాలు ఉన్నప్పటికీ, ఇరాన్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించే అరుదైన అవకాశాన్ని భారత్ కోల్పోయిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని సరిహద్దు ప్రాంతాల్లో భారత సైన్యం పెట్రోలింగ్‌ను చైనా అడ్డుకుంటోందని, గల్వాన్ ఘర్షణల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశాన్ని బలహీనపరిచిందని ఆయన విమర్శించారు. బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)లను ఒక 'జోకర్ల బృందం'గా అభివర్ణించిన రాహుల్ గాంధీ, ఆ సంస్థలు దేశంపై ఏకపక్ష రాజకీయ వ్యవస్థను రుద్దేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, పార్లమెంటులో ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం విస్మరిస్తోందని మండిపడ్డారు.

# రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం

## - 600 మంది విద్యార్థులపై కేసులు నమోదు



రాంచీ (ప్రశ్న న్యూస్) ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయంటూ ఆరోపిస్తూ రాంచీలో చేపట్టిన విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. నిరుద్యోగ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఏకంగా 600 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేశారు.

### - ఉద్రిక్తతకు దారితీసిన ఘటనలు:

జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, వివాదాస్పద పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు రాంచీలోని పాత అసెంబ్లీ భవనం నుంచి కొత్త అసెంబ్లీ భవనం వైపు మార్చ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పదే పదే టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి.ఈ క్రమంలో, అసెంబ్లీ వద్ద జరిగిన హింస, విధ్వంసం, శాంతిభద్రతల విఘాతంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ముందస్తు అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడం, పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి తీవ్ర ఆరోపణలతో 100 మంది కీలక నాయకులతో పాటు మరో 500 మంది విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# కాళ్ల మీద పడి ఏడ్చినా కరగని కర్కశ వ్యవస్థ

## - రైతన్న కన్నీటి గాథ

మెదక్ (ప్రశ్న న్యూస్) దేశానికి వెన్నెముక' అని మైకులు పగిలిపోయేలా ప్రసంగాలు దంచే పాలకులారా కాస్త కళ్లు తెరిచి చూడండి! మీ పాలనలో అన్నదాత వెన్నుముక విరిగిపోతోంది. మట్టిలో చెమట చిందించి దేశానికి తిండిపెట్టే రైతు, ఒక బస్తా యూరియా కోసం నడిరోడ్డుపై మోకరిల్లి భిక్షమెత్తుకుంటున్నాడు. పొలాల్లో పచ్చని పంటలు కలకలలాడాల్సిన వేళ, ఎరువుల కేంద్రాల వద్ద కన్నీటి ఏరులు పారుతున్నాయి. కాలం కలసిరాక, విత్తనాలు దొరకక, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నను ఆదుకోవాల్సింది పోయి 'సాంకేతికత' పేరుతో అతని నెత్తిపై గుదిబండను మోపారు. ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక రైతు బతుకంటే అధికారులకు ఉన్న చులకన భావమా

### - కాళ్లు పట్టుకుంటా సామీ.. ఒక సంచి ఇయ్యండి!

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలో జరిగిన ఉదంతం చూస్తే ప్రతీ ఒక్కరిని కదలించి వేస్తుంది. వ్యవస్థను ఛీ కొట్టాలనిపిస్తుంది. పీఏసీఎస్ కేంద్రానికి వచ్చిన ఒక వృద్ధ రైతు, అక్కడ ఉన్న అధికారుల కాళ్లపై పడి దండం పెడుతూ ఏడ్చిన దృశ్యం ఈ వ్యవస్థ వైఫల్యాన్ని ఎత్తి చూపుతుంది. "సార్.. దండం పెడతా, కాళ్లు పట్టుకుంటా నాకు ఒక్కటంటే ఒక్క యూరియా బస్తా ఇయ్యండి. నాకు కొడుకులు లేరయ్యా ఫోన్లలో యాప్‌లు వాడటం నాకెట్ల వస్తది" అంటూ ఆ పెద్దాయన పెడబొబ్బలు పెడుతుంటే, సిబ్బంది గుండెల్లో ఏకోశానా కనికరం కలగకపోవడం క్రూరత్వానికి పరాకాష్ట! ఓటు వేయించుకోవడానికి కాళ్లు పట్టుకునే నాయకులు, ఇప్పుడు ఓటేసిన రైతునే కాళ్ల దగ్గర పడేసుకుని రాక్షస ఆనందం పొందుతున్నారు.

### - ఏసీ రూముల నుంచి ఏలే దొరలారా.. ఇదేనా మీ పాలన?

చదువురాని పల్లెటూరి రైతుకు 'మొబైల్ యాప్ బుకింగ్' అని నిబంధనలు పెట్టడం ఏ రకమైన పిచ్చిచర్య? చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉండాలి, దానికి డేటా ప్యాక్ ఉండాలి, ఏసీ గదుల్లో కూర్చునే ఉన్నతాధికారులు డిజైన్ చేసిన ఆ యాప్‌లో ఆప్షన్లు నొక్కడం తెలిసి ఉండాలి. కేవలం ఫోన్ వస్తే ఎత్తి మాట్లాడటం మాత్రమే తెలిసిన అమాయక రైతు, ఈ డిజిటల్ నెట్‌వర్క్ చదరంగంలో ఎలా గెలుస్తాడు కనీసం నెట్‌వర్క్ కూడా సరిగ్గా ఉండని పల్లెటూర్లలో ఆన్‌లైన్ బుకింగ్ అని కండిషన్లు పెట్టే ముందు, అసలు ఆ నిర్ణయం తీసుకున్న పాలకులకు కాస్తయినా జ్ఞానం ఉందా అని కడుపు మండిన రైతాంగం నిలదీస్తోంది.

### - పంట పండకముందే ప్రాణాలు తీస్తున్న నిబంధనలు!



సాంకేతికతను తీసుకురావడం అంటే రైతులకు సాయం చేయడం, అంతే తప్ప వాళ్లను సచ్చేలా వేధించడం కాదు. ఊళ్లల్లో అధికారులు తిరిగి యాప్‌ల గురించి అవగాహన కల్పించారా అంటే అదీ లేదు. యూరియా సంచి దొరకక పైరు ఎండిపోతుంటే చేసిన అప్పులు తీర్చే దారిలేక అన్నదాతలు పురుగుల మందు డబ్బాలను ఆశ్రయిస్తున్నారు. సీతాకోకచిలుకలు వాలాల్సిన పొలాల్లో శవాల దిబ్బలు లేస్తున్నాయి. రైతు కన్నీరు పారిన నేల ఏనాడూ బాగుపడలేదన్న నిజం పాలకులు గుర్తుంచుకుంటే మంచిది. ఎల్ నినోతో అల్లాడుతున్న రైతుల కోసం ఇలాంటి విధానాన్ని పక్కనబెట్టి సులభంగా, నేరుగా యూరియా అందేలా చర్యలు తీసుకోకపోతే.. ఆగ్రహించిన అన్నదాత తిరగబడటం ఖాయం

# మీసేవ కేంద్రాలలో నూతన పింఛన్ దరఖాస్తు సేవలు

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నూతన పింఛన్ దరఖాస్తు సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా మేనేజర్ కే శ్రావణ్ కుమార్ తెలిపారు. పింఛనుకు అర్హత కలిగిన ప్రజలు తమ సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సంప్రదించి నూతన పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా అవసరమైన వివరాలను నమోదు చేసి సంబంధిత పత్రాలను జత చేసి ఆన్లైన్లో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు విజయవంతంగా సమర్పించిన అనంతరం అప్లికేషన్ ఐడి జారీ అవుతుందని ఏ అప్లికేషన్ ఐడి ద్వారా భవిష్యత్తులో దరఖాస్తు వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. అర్హత గల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. తమ సమీపంలోని మీసేవ కేంద్రాల ద్వారా నూతన పింఛన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఇది చెరువు అనుకున్నారా..అయితే మీరు మురికిలో కాలేసినట్లే

- బండ్లగూడలో చెరువులా మారిన డ్రైనేజీ నీరు
- పట్టించుకోని అధికారులు, రోగాల బారిన పడుతున్న కాలనీవాసులు
- డిప్యూటీ కమిషనర్‌కు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా నిర్లక్ష్యమేనా.?

కీసర( ప్రశ్న న్యూస్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని బండ్లగూడలో డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా ఉన్న కాలనీలో సుమారు 100 నుండి150 గృహాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీలోని మురుగునీరంతా ఒకే చోట చేరి చెరువును తలపిస్తోంది. దానితో తీవ్రమైన దుర్గంధం, దోమలు ఈగలు వ్యాపించి రకరకాల వ్యాధులు వస్తున్నాయని సానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల సొంత నిధులతో పైప్‌లైన్ వేసినా ఫలితం శూన్యం

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో, విసిగిపోయిన కాలనీవాసులు తమ సొంత డబ్బులు వేసుకొని పాక్షికంగా డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసుకున్నారు. అయితే, ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీ కాలువను మూసివేయడంతో మురుగునీరు రివర్స్ కొట్టి కాలనీలోకి చేరుతోందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దీనివల్ల కాలనీలోని బోర్ల నీరు కలుషితమై తాగునీరు విషతుల్యంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


### ముప్పులో పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం..

దుర్వాసన, దోమల, ఈగల తీవ్రతతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని, కలుషిత నీటిని తాగి పలువురు స్థానికులు ఇప్పటికే రోగాల బారిన పడ్డారని వాపోతున్నారు.

అంతేకాకుండా, ఈ మురుగు గుంటకు ఎదురుగానే పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ తో పాటు పరిసర ప్రాంతాల్లో పలు అంతర్జాతీయ పాఠశాలలు ఉన్నాయి. రోజూ వేలాది మంది విద్యార్థులు ఈ మురుగునీటి గుండానే రాకపోకలు సాగిస్తుండటంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.

### అధికారులు తక్షణమే స్పందించాలి

మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ప్రజల, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.





Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588